# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 4, సంచిక 1 | డిసెంబర్, 2023 | పుటలు 20


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6-7 | ఆలంబన క్షేత్రం |
| 8 | తెలంగాణ |
| 9-13 | ఆంధ్ర ప్రదేశ్ |
| 14 | ఇతర రాష్ట్రాలు |
| 15 | కలం స్నేహితులు |
| 16 | వివాహ వేదిక |
| 17 | ప్రతిభాస్థలి |
| 18 | ఆరోగ్యమస్తు |
| 19 | భువన కరణం |
| 20 | మన సంపదలు |
| 20 | భూగ్రహాన్ని కాపాడుదాం |
| 20 | ఐక్యవేదిక కాలమ్ |





లేఖకు ఇప్పుడు 3 ఏళ్ళు నిండాయి. శోభాయమానమైన ఈ "లేఖ" ప్రయాణంలో మా తోటి ప్రయాణికులకు అభినందనలు, ధన్యవాదాలు!

- లేఖ సంపాదకీయ బృందం

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## బీసీ ఆత్మగౌరవ సభలో ప్రధాని నరేంద్ర మోడీతో ముఖాముఖి





హైదరాబాద్ ఎల్ బి.స్టేడియంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీసీ ఆత్మగౌరవ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరైనారు. అందులోభాగంగానే బి.సి కులాల ఆత్మగౌరవం పై గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ సుదీర్ఘ ప్రసంగానంతరం, ప్రత్యేక అహ్వానితులైన 21 ప్రముఖ బీసీ కుల అగ్ర నాయకులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక లాంజ్ లో, గౌరవ ప్రధానమంత్రితో ముఖాముఖి జరిగిన సమీక్షలో మన ఐస్కా అధ్యక్షులు శ్రీ కృష్ణారావు శిష్టకరణం కేటాయించిన కొద్ది సమయంలో, శిష్టకరణం సామాజిక వర్గానికి ఓబీసీ జాబితాలో చేర్చుటకై వినతి పత్రం అందజేసి, ఆవశ్యకతను వివరించుటతో, గౌరవ ప్రధాని స్పందిస్తూ, కేంద్ర మంత్రివర్యులు శ్రీ కిషన్ రెడ్డి, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గార్ల సమక్షం లో, మన శిష్టకరణం కులం ఓబీసీ జాబితాలో చేర్చుటకు డాక్టర్ లక్ష్మణ్ చొరవతో పెండింగ్ లో ఉన్న ఓబీసీ జాబితాలో చేర్చే కులాలలో ముఖ్యంగా “శిష్టకరణం, సొండి, అరిమరాఠీ” కులాలతో పాటు మరికొన్ని కులాలను ఓ.బి.సి జాబితాలో చేర్చుటకు రంగం సిద్ధమైందని, గౌరవ ప్రధాని మోడీ స్వయంగా తన మాటలలో హామీ ఇవ్వడం జరిగింది.







మన సామాజికవర్గానికి ఓబీసీ జాబితాలో చేర్చుటకై సుదీర్ఘ కాలం గావెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న యావత్ శిష్టకరణం సమాజం, గత 14 సంవత్సరాలుగా నిర్విరామ పోరాటం చేస్తున్న మన కృష్ణారావు శిష్టకరణం మరియు ఇతర శిష్టకరణ నాయకుల “కల” ఈ సమావేశంలో ఫలించిందని, వారందరి ఆశయసిద్ధి పతాక స్థాయికిచేరిందని నమ్ముతూ, వారందరి ప్రయత్నానికి ' లేఖ' తరుపున అభినందనలు.

ఈ కార్యక్రమంలో శిష్టకరణ సభ్యులు సర్వ శ్రీ చౌదరి ప్రసాద్ బెంగళూరు, డి.వి.రమణమూర్తి, నందిగాం శ్రీనివాసరావు, శంకర్ పట్నాయక్, కొట్టక్కి వేంకటేశ్వరరావు, దశమంత్రి నరేష్ పట్నాయక్, మంత్రి నరసింహారావు, ప్రభాకర్ రావు, అరుణ్ కుమార్, హరీష్ పట్నాయక్ హాజరు అయ్యారు.

## డిసెంబర్ లో జరగనున్న శిష్టకరణ వనభోజన కార్యక్రమాలు

**03-12-2023**

1) **తెలంగాణా రాష్ట్ర శిష్టకరణసంఘం, (TSSKA)**
   స్థలం: మేల్కొటే పార్క్,నారాయణగూడ ,హైదరాబాద్
   ఫోన్: 9849729400, 7995161283

2) **విజయనగరం శిష్టకరణం సంఘం, విజయనగరం**
   స్థలం: నెల్లిమర్ల వెళ్ళేదారిలో సారిపల్లి దగ్గర శ్రీ అల్లెనరమేష్ తోటలో
   ఫోన్: త్యాడ ప్రసాద్ – 9133686224

3) **పార్వతీపురం శిష్టకరణం సంఘం**
   స్థలం: సీతారామ పురం తోట, హార్టికల్చర్ బస్ స్టాప్ సమీపాన (గత ఏడాది జరిగిన తోటలోనే).
   ఫోన్: వివరాలకు 9441162350,7780616493,9440706156
   పార్వతీపురం పట్టణం, పార్వతీపురం రూరల్, గురుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మ వలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన శిష్టకరణాలకు స్వాగతం.

4) **శిష్టకరణం సేవా సమితి, రాజామహేంద్రవరం**
   స్థలం: పుల్లయ్య గారి మామిడి తోట, బూరుగుపూడి గ్రామం (రాజముండ్రి నుంచి వెళ్తుంటే ఎయిర్ పోర్ట్ మెయిన్ గేట్ ముందు తోట)
   ఫోన్: 96521 92457. 92481 73281, 93466 10714, 94924 92923

**10-12-2023**

1) **శిష్టకరణం సంక్షేమ సంఘం, హైద్రాబాదు**
   స్థలం: భేల్ యూనియన్ ఆఫీస్, లింగంపల్లి హైదరాబాద్
   ఫోన్: డి . వి .కృష్ణారావు శిష్టకరణం 73828 06379

2) **గాజువాక శిష్టకరణ సంఘం**
   స్థలం: స్టీల్ ప్లాంట్ ప్రాంతంలోని పాత కణితి శివాలయం ఆవరణ
   ఫోన్: గౌరీ ప్రసాద్ కరకవలస 9347872339
   శ్రీ బలివాడ సత్యారావు 9963344957

3) **సీతమ్మధార శిష్టకరణ సంఘం**
   స్థలం: ముడసర్లోవా పార్క్ విశాఖాపటం
   ఫోన్: ప్రభాకర్ దాస్ – 90593 88899

4) **రణస్థలం, లావేరు మండలం శిష్టకరణం సంఘం**
   స్థలం: కొండములగం రోడ్డులోని ఐరిస్ స్కూల్ వెనుక ఉన్న గార్డెన్ వద్ద
   ఫోన్: 98496 74715, 85008 88090, 94400 61955

**17-12-2023**

1) **ఢిల్లీ & ఎన్సీఆర్ శిష్టకరణ సంఘం, ఢిల్లీ**
   స్థలం: తల్కటోరా స్టేడియం
   ఫోన్: 9310384026, 8368338762, 97177729177

# కీర్తి కిరీటాలు

## సహృదయసాహితి కవి సమ్మేళనం లో ముఖ్య అతిథి శ్రీ యు.జె.ఏం. రావు



5-11-2023 నాడు విశాఖపట్నం ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీ మీటింగు హాల్ లో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విశాఖపట్నానికి చెందిన సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగినది. సహృదయ సాహితి సంస్థ అధ్యక్షులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయం, గ్రంథపఠనం అంశాలపై పలువురు కవులు తమ కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ యు.జె.యమ్ రావు గారు హాజరయారు. ముందుగా పబ్లిక్ లైబ్రరీలోని వివిధ విభాగాలను సందర్శించి, సందర్శకుల పుస్తకంలో గ్రంథాలయం నిర్వహణపై ప్రశంసలు రాసి సంతకం చేశారు. అనంతరం కవి సమ్మేళన కార్యక్రమంలో గ్రంథాలయాల ఆవశ్యకతను, గ్రంథపఠనం గురించి తన ప్రసంగంలో తెలిపారు. తదనంతరం సభానిర్వాహకులు ముఖ్యఅతిథి శ్రీ యు.జె.యమ్ రావుగారిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ యు.జె.యమ్ రావు గారికి, నిర్వాహకులు మన శిష్టకరణం సాహితీవేత్త శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారికి అభినందనలు తెలియజేద్దాం.

## చి. ఆయుషి కి అంతర్జాతీయ నృత్య పోటీలో బహుమతి



చతిస్గడ్ రాయపూర్ కు చెందిన శ్రీమతి మంత్రి సంధ్యా రాజ్ మరియు శ్రీ మంత్రి ఎమ్. వి. రాజు గారి అమ్మాయి చి. మంత్రి ఆయుషి పట్నాయక్, అఖిల భారత నృత్య కళాకారుల సంఘం వారు కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో జరిపించిన అంతర్జాతీయ స్థాయిలో నృత్య పోటీలలో రెండవ బహుమతి గెలుచుకోవడం శిష్టకరణ జాతికే గౌరవం. చి. కుమారి ఆయుషికి అభినందనలు.

## సీనియర్ జర్నలిస్ట్ శ్రీ షణ్ముఖరావుకు సన్మానం

శ్రీ బెహరా షణ్ముఖరావు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జాతీయ మానవహక్కుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా జనరల్ సెక్రెటరీ, ప్రజావర్గం దినపత్రిక ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్, వారిని జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా, శ్రీకాకుళంజిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారు, ఘనంగా సన్మానం చేయడం జరిగినది.



## వ్యాస రచన పోటీలో చి. సాయి అమృతకు ప్రథమ బహుమతి



పార్వతీపురం స్థానిక లయన్స్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న చి. బెలగాం సాయి అమృత, డాటరాఫ్ శ్రీ బెలగాం చంద్రశేఖర్ రావు (యల్.ఐ.సి శేఖర్ గారు), చిల్డ్రన్స్ డే సందర్భంగా జరిగిన ఎస్సే రైటింగ్ కాంపిటేషన్లో ప్రథమ బహుమతి గెలుచుకుంది. 14-11-2023 నాడు లయన్స్ కళ్యాణ మండపంలో జరిగిన ఒక కార్యక్రమంలో శ్రీ ద్వారపురెడ్డి జగదీష్ చేతుల మీదుగా బహుమతి తీసుకుంది. శిష్టకరణ ఆణిముత్యమైన చి. సాయి అమృతకు అభినందనలు తెలియజేద్దాం.

## ముఖ్యఅతిథిగా బెహరా ఉమ

14-11-2023 నాడు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములునకు పార్వతీపురంనకు చెందిన మన శిష్టకరణ ప్రముఖ బాల సాహిత్య వేత్త శ్రీ బెహరా ఉమామహేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం.ఇ స్కూల్ ఆడబడి మరియు స్కూల్ హెచ్.ఎం జనార్ధన రావు గారు, కే శ్రీనివాసరావు గారు ఎం.ఏ స్కూల్ ఆడబడి, మరియు రిటైర్డ్ ఇంగ్లీష్ టీచర్ టి.ఆర్.ఎం.ఎం స్కూల్ ఎ. మిన్నా రావు గారు, గ్రంథాలయాధికారి ఏ ధర్మారావు మరియు పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లీడర్షిప్ ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో శ్రీ సత్య రావు

లయన్స్ ఇంటర్నేషనల్ వారి డిస్ట్రిక్ట్ లయన్స్ లీడర్షిప్ ఇన్స్టిట్యూట్ వారిచే నర్సీపట్నంలో ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగింది. ఇందులో మన శ్రీ బలివాడ సత్య రావు పాల్గొన్నారు.




## కరాటే ఛాంపియన్షిప్ లో చి. ఆకాష్ కు ప్రథమ స్థానం

5-11-2023 నాడు విజయవాడ ఇబ్రహీంపట్నం లో నిర్వహించినటువంటి 22వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2023 పోటీలలో పాల్గొని మొదటి స్థానం సంపాదించి నిర్వాహకులనుండి ప్రశంసాపత్రాన్ని, మెమెంటోను అందుకున్న చి. బలివాడ రామ ఆకాష్ (సన్నాఫ్ శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్).



# కీర్తి కిరీటాలు

## సాహితీసామ్రాట్ స్వర్ణకంకణ విజేత గా శ్రీ రాజారావు



5-10-2023 నాడు కరీంనగర్ కు చెందిన ఆర్యాణి సకల కళావేదిక మరియు గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ సంయుక్తంగా ఆన్ లైన్ లో నిర్వహించిన కవితల పోటీలలో ఒక గంట వ్యవధిలో ఐదు ప్రశంసార్హమైన చక్కని కవితలను రాసి సాహితీ సామ్రాట్ పురస్కారాన్ని, స్వర్ణకంకణ విజేతగా బహుమతిని (పోస్టు ద్వారా ) అందుకున్న మన శిష్టకరణం కవులు ఆమదాలవలసకు చెందిన శ్రీ కుప్పిలి వెంకటరాజారావు.

## ఐ.హెచ్.ఆర్.పి.సి రాష్ట్ర జనరల్ సెక్రటరీగా శ్రీమతి ప్రియాంక ఎంపిక

ఐ.హెచ్.ఆర్.పి.సి (ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్) కు తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పదవికి శ్రీమతి ప్రియాంక మోటూరి ఎంపికయ్యారు. బీ.హెచ్.ఈ.ఎల్ కు చెందిన మోటూరి బలరామ స్వామి భార్య శ్రీమతి ప్రియాంక.




## డా. భీమారావుకు సత్కారం

భువనేశ్వర్‌లోని ఆర్యన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్, డా. రఘుపాత్రుని భీమారావును 17 నవంబర్ 2023న అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవం సందర్భంగా వారి ఆడిటోరియంలో సత్కరించారు.




## కవి మూర్తి, శరత్కవి లకు పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సన్మానం



తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ గౌరవ అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త. గంటా మనోహర్ రెడ్డి గారి కలం నుండి జాలువారిన ఘంటారావం పుస్తకావిష్కరణ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో సాయంత్రం 5గంటల నుండి రాత్రి పది గంటల వరకు జరిగింది.

ఈ కార్యక్రమంలో కవులకు కవయిత్రులకు సన్మానం చేయడం జరిగింది. తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక అధ్యక్షులు, విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, జగన్నాధపురం గ్రామం తాలూకా శ్రీ పి.ఆర్.ఎస్.ఎస్.ఎన్ మూర్తికి, "శరత్కవి" శ్రీ డి.వి రమణమూర్తికి, మంత్రి శ్రీదేవి అధ్యక్షురాలు, అధికార భాషా సంఘం, తెలంగాణ, చేతుల మీదుగా సన్మానం జరిగింది.

## ఉన్నత వైద్య విద్యకు వెళుతున్న డాక్టర్ షర్మిలికి వీడ్కోలు సత్కారం



గుర్ల పి.హెచ్.సీలో సుదీర్ఘ కాలం వైద్యురాలిగా పనిచేస్తున్న డాక్టర్ బెహరా షర్మిలి ఉన్నత వైద్య విద్య పీజీ కోర్సులో సీటు లభించింది. ఈ సందర్భంగా ఆమెకు ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేసి సన్మానించారు. పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అందరితో స్నేహశీలిగా పేరు పొందిన డాక్టర్ షర్మిలి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో వైద్యులు, హోమియో వైద్యులు, పి.హెచ్.సీ సిబ్బంది, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



## రాజేంద్ర ప్రసాద్ తో సన్నివేశంలో రవీంద్రనాథ్

ఓ బేబీ, వెంకీమామ, ధమాకా, కార్తికేయ-2 వంటి ఎన్నో విజయవంతమైన చిత్రాలను నిర్మించిన ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ తాజాగా నిర్మిస్తున్న నూతన చిత్రానికి సంబంధించిన షూటింగు ఇటీవల అరుకులో జరిగింది. ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రముఖ పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో రాజేంద్ర ప్రసాద్ తో కలిసి పార్వతీపురానికి చెందిన శ్రీ పక్కి రవీంద్రనాథ్ ఒక ముఖ్యమైన సన్నివేశంలో నటించారు. జయమ్మ పంచాయతీ తర్వాత రవీంద్రనాథ్ నటించిన మరో రెండు చిత్రాలు త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. కాగా రవీంద్రనాథ్ నటించిన నాల్గవ చిత్రం ఇది.

## శ్రీమతి రామానుజమ్మకు డీసీపీ సత్కారం

రవీంద్రభారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో నిర్మల హైస్కూల్‌లో సుదీర్ఘ సేవలందించినందుకుగాను శ్రీమతి ఈవీ రామానుజమ్మను డీసీపీ శిల్ప వల్లి ఘనంగా సన్మానించారు.







# సంపాదకీయం

## నవంబర్ నెల అంతర్ముఖం

సమస్త శిష్టకరణ జన బంధువులకు లేఖ హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఈనెల విశ్లేషణలో ముఖ్యము గ కార్తిక సమారాధన ల గురించి మాట్లాడుకోవాలి.

కంచరపాలెం సంఘం వారి వన భోజనాలు, ఆత్మీయ కలయిక మరియు వివాహ పరిచయ వేదిక వారి కార్యాచరణ ప్రణాళికకు, కృషికి పట్టుదలకు, ఫాలోఅప్ కి నిదర్శనం. వారి టీమ్ అందరికీ అభినందనలు. అలాగే తుని, ఖిలాయి, భువనేశ్వర్, తిరుపతి లో కూడా ఆత్మీయ కయికలు జరిగాయి. వివరాలు సేకరించి ముందు పేజీ లలో పొందుపరచాము. వీరికి అభినందనలు. సంవత్సరానికి ఒకసారి ఈ ఆత్మీయ కలయికలు తప్పకుండా బంధాలను, ఐక్యతను ప్రతిష్టపరుస్తాయి. వచ్చే నెలలో మరిన్ని సమారధనలు విజయవంతం కావాలని కోరుకుందాం.

మరో ముఖ్య కార్యక్రమం చోటు చేసుకుంది అదే కులగణన. మన శిష్టకరణ కులగణన ఎప్పటినుంచో నలుగుతున్న అంశం. ఏ.పి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ గణాంకాలు చాలా అవసరం. కొంతమంది మన కుల ఔత్సాహికులు చేపట్టినప్పటికి, వివిధ కారణాల వలన మొత్తం కుల గణన జరగలేదనే చెప్పాలి. ఇక పరోక్ష సర్వే బట్టి శిష్టకరణ కుల జనాభా, ఒక ఆంధ్ర రాష్ట్రంలోనే ఐదు లక్షల పై చిలుకు ఉండవచ్చని అంచనా. ఎంత వరకు అనే ది ఈ కులగణనలో తెలుస్తుందని ఆశిద్దాం.

ఇక ఈ నెల లో రాజకీయాలలో శ్రీ జె. శ్రీనివాస్, ధైర్యము గా ఒక అడుగు ముందుకు వేసి, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల లో ఎమ్మెల్యే గా పోటీ చేశారు. జయాపజయాలు పక్కన పెడితే, ఇలా పాల్గొనటం మన చిరకాల వాంఛ అయిన అధికార వాటకు నాంది. ముందు, ముందు మరికొంతమంది పాల్గొంటే విజయావకాశాలు దక్కుతాయి.

ఆఖరిగా ఒక విన్నపం. మనవాళ్లలో మీకు తెలిసిన వారు ఎవరైనా ఏమైనా సాధిస్తే, ఆత్మీయ కలయికలు, రాజకీయాల్లో పాత్ర వహించినా లేదా సేవ చేస్తే మాకు వివరాలు తెలుపగలరు. అది ప్రపంచవ్యాప్తంగా మనవారికి చేరేటట్టు లేఖ చేస్తుంది. కావలసిన ఫోన్ నెంబర్స్, ఈమెయిల్ అడ్రస్ ఈ లేఖ ఆఖరి పేజీలో ఉన్నాయి గమనించగలరు.

“సర్వ శిష్టకరణ జనబంధు సుఖినోభవంతు”

*- జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

*ప్రధాన సంపాదకులు*

# ముఖాముఖీ

## సదా సమాజ సేవలో...

***మన శిష్టకరణం మహిళ, 75 ఏళ్ల వయసులోనూ మన సమాజ కార్యకలాపాల పట్ల ఆసక్తి కనబరచడం నిజంగా హృదయాన్ని హత్తుకునేలా ఉంది. భర్త వదిలివెళ్లిన వారసత్వం నుంచి ఆమె స్ఫూర్తి పొందడం నిజంగా విశేషం. జాతీయ స్థాయిలో స్వర్గీయ శ్రీ ఎన్పీఆర్ ఎం పట్నాయక్ ఆలిండియా శిష్టకరణం అసోసియేషన్ (AISKA) జాతీయ అధ్యక్షుడిగా పోషించిన కీలక పాత్రను దృష్టిలో ఉంచుకుని, మరియు ఆయన సతీమణి ఆయన విలువలను కొనసాగించడం అనే ఆమె ఆసక్తిని గమనించిన ఐస్కా (AISKA) అధ్యక్షులు శ్రీ డబ్బీరు కృష్ణారావు గారు ఆమెను ఐస్కాలో ఉపాధ్యక్షురాలిగా ఒడిశా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ నియమించారు. ఈ చిన్న పరిచయం ద్వారా మీరు ఆమెను శ్రీమతి సాతుమహంతి సీతాలక్ష్మి పట్నాయక్ గా సరిగ్గా గుర్తించారు. ఇప్పుడు ఆమెతో మాట్లాడదాం.***



సాతుమహంతి సీతాలక్ష్మి పట్నాయక్

| | |
|---|---|
| తండ్రి: | స్వర్గీయ శ్రీ జగ్గుమంత్రి కామేశ్వరరావు |
| తల్లి: | స్వర్గీయ శ్రీమతి మంత్రి మీనాక్షమ్మ |
| భర్త: | స్వర్గీయ శ్రీ సాతుమహంతి వెంకట రమణ మూర్తి పట్నాయక్ |
| కుమారుడు: | శ్రీ గౌరీశంకర్ |
| కుమార్తెలు: | శ్రీమతి మండవకురిటి పూజా పట్నాయక్ (సిడ్నీ), శ్రీమతి బలగ మీనాక్షి పట్నాయక్ (అమెరికా), శ్రీమతి బెహరా రాణి పట్నాయక్ (అమెరికా) |
| స్వస్థలం: | బెర్హంపూర్, ఒడిశా |

***దయచేసి మీ గురించి మరియు మీ కుటుంబం గురించి తెలియపరచండి.***

ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు అయిన మా నాన్న ఖరగ్ పూర్ లో రైల్వే ఉద్యోగి. 1948లో ఖరగ్ పూర్ లో జన్మించిన నేను ప్లస్ 2 (XII) వరకు చదువుకున్నాను. నేను గృహిణిని. నా భర్త బెర్హంపూర్ లో న్యాయవాది. సమాజానికి ఎనలేని సేవలందించినందుకు దేశవ్యాప్తంగా ఎన్పీఆర్ఎం పట్నాయక్ గా ఆయన శిష్టకరణాలందరికీ సుపరిచితులు. ఆయన ఐస్కాకు తొలి అధ్యక్షుడు. నాకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు.

***మీ కమ్యూనిటీ కార్యకలాపాల గురించి దయచేసి మాకు చెప్పండి.***

మా కమ్యూనిటీ మహిళల కోసం పెళ్లిళ్లు చేయడం, పేదలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం వంటి అనేక కమ్యూనిటీ కార్యక్రమాలను నిర్వహించాను. శిష్టకరణం సభలు, సమావేశాలు, కార్యక్రమాల్లో పాల్గొనడానికి నా భర్తతో కలిసి అనేక రాష్ట్రాలకు వెళ్లాను. 1966లో బెర్హంపూర్ శిష్టకరణం మహిళా సమాజం అధ్యక్షురాలిగా ఎన్నికయ్యాను. బెర్హంపూర్ లోని అన్ని శిష్టకరణం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాను. అఖిల భారత స్థాయిలో నిర్వహించే ఐస్కా ప్రధాన సదస్సులన్నింటికీ విరాళం ఇచ్చాను. బెర్హంపూర్ లో శిష్టకరణం మహిళా మహాసభను విజయవంతంగా నిర్వహించి, భారతదేశం నలుమూలల నుంచి హాజరైన జాతీయ, రాష్ట్ర శిష్టకరణం నాయకులందరినీ ఘనంగా సన్మానించాను. 2022లో శ్రీ డబ్బీరు కృష్ణారావు గారి నాయకత్వంలో నేను ఐస్కా ఉపాధ్యక్షుడిగా (ఒడిశా) ఎన్నికయ్యాను. నేను బెర్హంపూర్ లోని మహిళా సమాజం (అన్ని కులాలకు చెందిన) జీవిత సభ్యురాలుని మరియు బెర్హంపూర్ యొక్క రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ సభ్యురాలుని.

***లేఖపై ఏమైనా కామెంట్స్?***

లేఖ అనే మాసపత్రికను ఆసక్తితో క్రమం తప్పకుండా అనుసరిస్తున్నాను. ఇది మన శిష్టకరణాలకు ఒక అద్భుతమైన వేదిక. మన శిష్టకరణం మహిళలు చేసే కార్యక్రమాల కవరేజ్ నాకు బాగా నచ్చింది.

***శ్రీమతి సీతాలక్ష్మి గారి ప్రకటన ప్రకారం, ఆమె తన భర్త నుండి చాలా ప్రేరణ పొందారు మరియు మన సమాజానికి సేవ చేయడంలో తన భర్త యొక్క నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆమె కూడా కోరుకుంటున్నారు. అవసరమైన బలం, ఉత్సాహంతో ఆమె అన్ని కార్యకలాపాల్లో విజయవంతం కావాలని లేఖ ఆకాంక్షిస్తోంది.***

*- ఇంటర్వ్యూ చేసినవారు:* శ్రీ సదాశివుని లక్ష్మణరావు

*సమన్వయకర్త:* జె. వి. చంద్రబాబు

*సంకలనం:* మంత్రి నరసింహారావు

# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణం హెల్పింగ్ హాండ్స్ అనే గ్రూప్.. ఇక పై శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ

శిష్టకరణం హెల్పింగ్ హాండ్స్ 23/05/2021నాడు నిస్వార్థ సేవకులైన మన బంధువు శ్రీ పక్కి ఉమా మహేశ్వర రావు గారు మరియు ఇతర ఉత్సాహవంతులైన బంధువులతో, ఆర్థికంగా వెనుకబడిన మన బంధువులకు చేయూత నివ్వాలనే ఉద్దేశం తో స్థాపించిన ఒక నిస్వార్థ సేవాగ్రూప్. ఆ గ్రూప్ లో చాలా మంది బంధువులు స్వఛ్ఛందంగా చేరి, ఇప్పటి వరకు 21 (ఇరవై ఒక్క) సేవా కార్యక్రమాల్లో, పేద కుటుంబాలకు, ఆలంబనగా నిలిచారు.

మన బంధువులలో చాలామంది ఆర్థిక స్థితి గతులు గురించి మనందరికీ తెలుసు. అట్టివారికి చేయూత నిస్తూ, పారదర్శకంగా పనిచేస్తున్న ఈ సంస్థకు చట్టబద్ధత కలిపిస్తూ, వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ లలో కాకుండా, సంస్థ బ్యాంక్ అకౌంట్ లోనే విరాళాలు సేకరించడం, చెల్లింపులు చేయడం వలన, దాతలకు ఆదాయ పన్ను మినహాయింపులు కోసం కావాల్సిన సర్టిఫికేట్ లు కోసం ప్రయత్నం చేస్తూ ముందుకు వెళుతున్న సంస్థ.

మన బంధువులకు సహాయం కావలసిన వారు, సహాయం చేయాలని అనుకొనే వారికోసం ఒక మొబైల్ ఫోన్ నంబర్ ను కూడా సంస్థ పేరున తీసుకోవడం జరిగింది.

**శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ మొబైల్ నెంబరు:** 90630 29716

దాతలు విరాళాలను పై మొబైల్ నంబరు కు ఫోన్ పే చేయవచ్చు, లేదా దిగువన ఇవ్వబడ్డ బ్యాంక్ అకౌంట్ నెంబరు కు ట్రాన్స్ఫర్ చేయ వచ్చును.

**బ్యాంక్ అకౌంట్:** శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ

**బ్యాంక్ పేరు:** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**అకౌంట్ నెంబరు:** 018512010001226

**అకౌంట్ టైప్:** సేవింగ్స్

బ్రాంచ్: అక్కయ్యపాలెం, విశాఖపట్నం

**IFSC:** UBIN0801852

ఇతర ఫోన్ నంబర్లుకు, బ్యాంక్ అకౌంట్ లకు విరాళాలను పంపవద్దు.

సమన్వయ కర్తలు:

అనంత ప్రసాద్ డొంకాడ: 9963436716

ఉమా మహేశ్వర రావు పక్కి : 9392234863

ఇమెయిల్: sistahelpinghandssociety@gmail.com

వాట్సాప్ గ్రూప్ లింక్: https://chat.whatsapp.com/Gvtq5I9lkODLMdN4EO4gDZ

## డా. అరికతోట కనకరాజు విరాళాలు – నవంబర్ 23



1) శ్రీకాకుళం వాస్తవ్యులు, శిష్టకరణప్రముఖులు, రిటైర్డు ప్రొఫెసర్ డా. అరికతోట కనకరాజు గారు ప్రతి యేడూ ఇస్తున్నట్టే ఈ యేడాది కూడా శ్రీకాకుళం రంగస్థల కళాకారుల సమాఖ్య వారికి ఈనెల 3, 4, 5 వ తేదీలలో జరగబోతున్న నాటిక పోటీల నిమిత్తం తనవంతుగా రూ 3000/-నగదును విరాళంగా అందించారు.



2) డా. కనకరాజుగారు నలుగురు పేద రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టే నిమిత్తం రూ.6000/- నగదు సాయంగా అందజేశారు. అందుకున్న విద్యార్థులు జి శ్రీనివాస్ మరియు కిరణ్ (రాజాం నారాయణ పాలిటెక్నిక్ కాలేజిలో చదువుతూన్నారు) రమేష్ మరియు ప్రవల్లిక (రాజాం, శ్రీకాకుళంలలో ఇంటర్మీడియట్ చదువుతున్నారు ).




3) శ్రీకాకుళంలోని పెద్దమందిరంలోని శ్రీ సత్యసాయిబాబా 98వ జన్మదినోత్సవం సందర్భంగా 15-11-2023న శ్రీ సత్యసాయిసేవాసమితి, శ్రీకాకుళం (SSSSSS)కి రూ. 5000/- విరాళం అందించినందుకు శ్రీకాకుళంలోని డాక్టర్ అరికతోట కనకరాజు మరియు శ్రీమతి అరికతోట ఉమా

## కలిసికట్టుగా నాగుల చవితి పూజలు

17-11-2023 నాడు నాగులచవితి పర్వదినం సందర్భంగా ఆముదాలవలస మండలం అక్కులపేట దరి వేణమ్మపేట గ్రామ పొలిమేరలోని పుట్టలో పాలు పొయ్యడానికి వేణమ్మపేట గ్రామ వాస్తవ్యులు అయిన మన శిష్టకరణాలకు చెందిన బంధువుల నాలుగు కుటుంబాల (మునగవలస, కుప్పిలి, బలివాడ, బెహరా కుటుంబాలకుచెందిన సభ్యులు) వాళ్ళు అందరూ కలిసి వెళ్ళడం జరిగింది. వీరందరికీ అభినందనలు. ప్రతి సంవత్సరం నాగులచవితికి ఈ సంప్రదాయం కొనసాగించాలని కోరుకుంటున్నాము. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మన శిష్టకరణకుటుంబాలు సరదాగా కలిసికట్టుగా ఇలాంటి పండగసందర్భాలలో ఐకమత్యంగా మెలగాలని, ఆ అందం, ఆనందం మరిచిపోలేనిదిగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలకు అటువంటి ఆప్యాయత అనురాగాలు చిరకాలం గుర్తుండిపోతాయన్నది నిజం. ఇలా వీలున్నచోటల్లా ఉన్న శిష్టకరణ కుటుంబాలు కలిసి జరుపుకోవాలని లేఖ కోరిక.



## రెడ్ క్రాస్ రక్తదాన శిబిరము లో డా. సురేషుబాబు

ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం లో భాగంగా తొట్లకొండ వద్ద గల పోలీస్ గ్రేహౌండ్స్ దగ్గర నిర్వహించిన రక్తదాన శిబిరమునకు ముఖ్య అతిథిగా గ్రేహౌండ్స్ కమాండెంట్ ఆర్ కె మీనా, ఐపీఎస్ గారు వచ్చి రక్తదాతలకు ప్రశంసా పత్రాలు ఇచ్చారు.



రక్త దాతలు ప్రాణదాతలు అని చెప్పారు. అలాగే రక్తదాన శిబిరమునకు ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్, సామాజిక ప్రజా వైద్యులు, డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ 50 సంవత్సరముల లోపల ఉన్న యువత యువకులు వారి ఆరోగ్య పరిస్థితులను బట్టి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చును. దీనిపై ఎటువంటి అపోహలు ఉండకూడదు అని చెప్పారు.

# ఆలంబన క్షేత్రం

## పాఠశాల కు కథల పుస్తకాలు కొరకు విన్నపము

మిత్రులందరికీ నమస్కారం.

ఇప్పుడు నేను కోటబొమ్మాలి ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఉన్నాను. మాపాఠశాలలో 609 మంది విద్యార్థులు కలరు వారందరికి తెలుగులో ధారాళంగా చదవడం వ్రాయడం నేర్పాలనే కాంక్షతో ఉన్నాను. కనుక దయార్ద్ర హృదయులయిన మీరు మీరు వ్రాసినవి లేదా మీకు వచ్చినవి కథల పుస్తకాలు అందించగలరని అర్థిస్తున్నాను. మీరు సరే అంటే నా చిరునామా ఇస్తాను. రవాణా ఖర్చులు నేను భరిస్తాను.

ధన్యవాదాలు తో

డబ్బీరు గోవిందరావు, ప్రధానోపాధ్యాయులు

జెడ్.పీ.హెచ్.ఎస్. కోటబొమ్మాలి, శ్రీకాకుళం జిల్లా – 532195.

ఫోన్: 9440642182

## హెల్పింగ్ హాండ్స్ సేవా కార్యక్రమము - 22

శ్రీ సాతుజోడ రమేష్ ఉల్లేఖనం: విశాఖ జిల్లా తెన్నేటి నగర్ వాస్తవ్యులు, శ్రీ కుప్పిలి చలపతి రావు గారు, వయస్సు 65 సంవత్సరాలు, ఆరోగ్యం బాగులేక హార్ట్ సర్జరీ జరిగి రెండు స్టంట్లు వేయడం జరిగింది. ప్రస్తుతం గవర్నమెంట్ ఇచ్చే ఓల్డ్ ఏజ్ ఫించన్ నే వీరికి ఆధారం.

మనమంతా తలో చెయ్యి వేసి ఎంతో కొంత సహాయం చేసినట్లయితే వీరి జీవన విధానం మెరుగు పరిచే వాళ్ళం అవుతాం. ప్రతి బంధువు ఈ సహాయ కార్యక్రమం లో భాగస్వామ్యం అవుతారని ఆశిస్తున్నాము. సహాయం చేయదలచినవారు శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ మొబైల్ నెంబరు 90630 29716 కు ఫోన్ పే ద్వారా గానీ, లేదా దిగువన ఇవ్వబడ్డ బ్యాంక్ అకౌంట్ నెంబరు కు ట్రాన్స్ఫర్ చేయ వచ్చును.

బ్యాంక్ అకౌంట్: శిష్ట హెల్పింగ్ హాండ్స్ సొసైటీ

బ్యాంక్ పేరు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ నెంబరు: 018512010001226

అకౌంట్ టైప్: సేవింగ్స్

బ్రాంచ్: అక్కయ్యపాలెం, విశాఖపట్నం

IFSC: UBIN0801852

## దివంగత శ్రీమతి కామేశ్వరి దేవి నేత్ర దానం

విశాఖపట్నం పియమ్ పాలెం వాస్తవ్యురాలు, శిష్టకరణసభ్యురాలు అయిన శ్రీమతి నాగుమంత్రి కామేశ్వరీదేవి (శ్రీ జయంతి చండీ పట్నాయక్ గారి సతీమణి) గారు 25-11-2023నాడు స్వర్గస్తులైనారు. కుటుంబసభ్యులు ఆమె నేత్రదానానికి అంగీకరించి ఆ ఏర్పాట్లు చేసినందుకు మనస్పూర్తిగ అభినందిస్తున్నాము. ఎంతో స్పూర్తిదాయకం.




**Free Medicines by courier for 100 days**

**SOLEN PHARMACEUTICALS**

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor’s approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**

## శ్రీ హెల్పాల్ అసోసియేషన్ బాలల దినోత్సవం

విశాఖపట్నం పీఎం పాలెం శ్రీ హెల్పాల్ అసోసియేషన్, పిఎం పాలెం శిష్టకరణ సేవా సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవ ఘనంగా జరిగింది. ప్రత్యేక అతిధులు గా ప్రముఖ బ్యూటిషన్ బి ప్రమీల, జి జి రామారావు మరియు అధ్యక్షులు లయన్ డొంకాడ అనిల్ కుమార్ లు ప్రసంగిస్తూ నేటి బాలలను భవిష్యత్ లో ఉన్నత పౌరులుగా తీర్చి దిద్దేందుకు విద్యార్థి దశలోనే బాటలు వేయాలన్నారు. విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించాలన్నారు. విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు ఆటపాటల పట్ల చిన్నారులకు ఆసక్తి కలిగించడం ద్వారా మానసిక వికాసంతో విద్యను అభ్యసిస్తారని పేర్కొన్నారు. పిల్లల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో సంఘం ప్రధాన కార్యదర్శి మండవకురిటి లక్ష్మి, ఉపాధ్యక్షురాలు పాడి కనకమహాలక్ష్మి, సహాయక కార్యదర్శి దుర్గాదేవి భవాని, సభ్యులు మేరీ రమ్య, పొట్నూరు కుశుబు, సతీ పార్వతి, డొంకాడ వసంత, నమ్మి సంతోషి తదితరులు పాల్గొన్నారు.



## అనాధులకు దుప్పట్ల పంపిణీ

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి జన్మదిన సందర్భంగా, అర్ధ రాత్రి, కావలి (నెల్లూరు జిల్లా) రైల్వే స్టేషన్లో ఉన్న అనాధులకు, శ్రీ కృష్ణమూర్తి కుప్పిలి దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ పరోపకార చర్యకు లేఖ అభినందనలు.





# సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ



## టి.ఎస్.ఎస్.కె.ఏ పిక్నిక్ కు ఆహ్వానం

03.12.2023 ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 3.30 వరకు జరగనున్న మన శిష్టకరణాల పిక్నిక్‌కి మీ కుటుంబ సభ్యులు మరియు బంధువులతో కలిసి హాజరు కావాలని మనవి.

పిక్నిక్ స్థలం: మెల్కోట్ పార్క్, విట్టల్వాడి/ నారాయణగూడ, HYD.

ఏర్పాట్లు:ఉదయం టిఫిన్, టీ, కాఫీ, భోజనం మరియు సాయంత్రం స్నాక్స్ మరియు టీ

ఈవెంట్‌లు:

(1) పిల్లలు మరియు పెద్దల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు

(2) నిపుణులచే ధ్యానం మరియు ప్రేరణపై ప్రసంగం

(3) ప్రముఖ వైద్యుల ఉపన్యాసాలు మరియు సలహాలు

(4) ఇతర ఆసక్తికరమైన ప్రోగ్రామ్‌ల

(5) 30వ వధువు మరియు వధూవరుల జాబితా (వివాహ పరిచయ వేదిక బుక్‌లెట్) వేదిక వద్ద పంపిణీ చేయబడుతుంది.

*- S. శ్రీనాధ స్వామి7995161283*

## ఎస్.డబల్యూ.ఏ పిక్నిక్ కు ఆహ్వానం

10-12-2023 శిష్టకరణ సంక్షేమ సంఘం హైద్రాబాదు వారిచే బి.హెచ్.ఈ.ఎల్ యూనియన్ ఆఫీస్, లింగంపల్లి హైదరాబాద్ లో వనభోజనాలకి మన సమీప బంధువు లందరికీ ఆహ్వానం.

కార్యక్రమ వివరాలు:

(1) 'ఈనాడు' వారి సౌజన్యంతో పెళ్లి పందిరి

(2) ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీల సహకారం తో ఈ సంవత్సరం 100 ఉద్యోగాలు లక్ష్యంగా జాబ్ మేళా

(3) మన నిరుద్యోగ మహిళలకు ALIP వారి సహకారంతో ఉపాధి శిక్షణ, ఋణ సదుపాయం, పేరున్న లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యం లో

(4) మెగా మెడికల్ కేంప్

(5) చిన్నారులకు ఆటా - పాట, మరెన్నో అద్భుత కార్యక్రమాలు

గమనిక : నిరుద్యోగ యువత తమ వివరాలను aiskadvk@gmail.com కు పంపండి.

*- కృష్ణా రావు శిష్ట కరణం*

*7382806379, 8247657735.*

## శ్రీ జన్నుమహంతి శ్రీనివాస్ ఎమ్మెల్యేగా నామినేషన్ దాఖలు

హైదరాబాదు వాస్తవ్యులు, శిష్టకరణరాజకీయవేత్త, జె.ఎం.ఎస్ పరిణామ్ ఫౌండేషన్, హైదరాబాద్ వ్యవస్థాపకులు అయిన శ్రీ జన్నుమహంతి శ్రీనివాస్ తను నమ్మిన సిద్ధాంతాల కొరకు రాజేంద్రనగర్, (హైదరాబాద్) అసెంబ్లీ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల బరిలో ఎమ్మెల్యే గా పోటీకి, రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.సి.పి.ఐ) తరపున నామినేషన్ వేయడం, అది అంగీకరించబడడం జరిగినందుకు వీరికి అభినందనలు తెలియజేద్దాం.

వీరు ప్రముఖ సమాజ సేవకులు. అంతేకాక గత 11 సంవత్సరములుగావారి ఫౌండేషన్ తరపున మహిళలకు, సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను నిర్వహిస్తున్నారు. అప్పట్లో గౌరవ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించారు.

విమెన్ ఎంత్రప్రెన్యూర్స్ అసోసియేషన్ ఫర్ ఎం.ఎస్.ఎం.ఈ. డెవలప్మెంట్ (డబల్యూ.ఈ.ఏ.ఎం.డి) తరపున మహిళా పారిశ్రామికవేత్త ల కు నైపుణ్య వృద్ధికి శిక్షణ ఇస్తున్నారు. వీరు పలు అవార్డులు, సన్మానాలు తో పాటు 'సేవారత్న అవార్డు 2021' అందుకున్నారు.

శిష్టకరణాలలో ఒకరు ముందుకు వచ్చి తెలంగాణా రాష్ట్రంలో ఎమ్మెల్యేగా పోటీ లో నిలబడడం ఎంతైనా శుభ పరిణామం. గర్వకారణం. మరియు శిష్టకరణాలందరికి స్ఫూర్తిదాయకం. వీరికి అభినందనలు తెలియజేద్దాం. విజయం సాధించాలని కోరుకుందాం.




## వడ్డి కరణాల ఆత్మీయ సమ్మేళన



భాగ్యనగరం వడ్డి కరణ కులస్తుల ఆధ్వర్యంలో 19.11.23. ఆదివారం హైదరబాద్ బి.హెచ్.ఇ.ఎల్ యూనియన్ ఆఫీస్ ఓపెన్ గార్డెన్ లో, వడ్డి కులస్తుల ఆత్మీయ సమ్మేళన వనసమరధన జరిగింద సుమారుగా 300 మంది బంధుమిత్రులు మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

ముఖ్య అతిథులుగా తెలుగు రాష్ట్రాల వడ్డి కులస్తుల పరిరక్షణ సమితి ఉభయ రాష్ట్రాల నాయకులు, శ్రీ పేరూరి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూహైదరాబాద్ నగరంలో సుమారుగా వివిధ జిల్లాల నుంచి వృతి ఉద్యోగాల నిమిత్తం వచ్చిన మాన కులస్తుల 10 వేల మందిఉన్నారు అని. మరి వారి ఉన్నతికై ప్రభుత్వం తగు సహకారం అందించి సహకరించాలనీ, వడ్డీలు కులానికీ వక కమ్యూనిటీ హాల్ కేటాయించాలని, అలాగే కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేసే విషయంలో తగు చొరవ చూపాలని, వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం “జై బి.సి, జై జై బి.సి, వడ్డీల ఐక్యత వర్ధిల్లాలి” అంటూ నినదించారు. వచ్చే సంవత్సరం లోపు వడ్డీలు సంఘాని మరింత పటిష్టంగా తయారు చేసి అందుకు అనుగుణంగా అందరం కలసి గట్టిగా పనిచేయాలని పిలువునిచ్చారు.

వడ్డి కులస్తుల పరిరక్షణ సమితినాయకులు, కార్యకర్తలు బి.సి అభిమానులు పాల్గొన్నారు. శ్రీ నందివాడ సుబ్రమణ్యం భాగ్యనగరం పరిరక్షణ సమితి నాయకులు మరియు వడ్డి కులస్తుల నాయకులు, నగరం నలుమూలల నుండ్డి తదితర బీసీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## రాజకీయాల్లో శిష్టకరణాలు - నవంబర్ 2023



1. భారతీయ జనతా పార్టీలో గత కొంతకాలంగా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ ఈరోజు నన్ను భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా మరియు గుంటూరు జిల్లా ఇన్చార్జిగా నన్ను నియమించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి కి అలాగే ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్ జి కి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటున్న నాకు అప్పచెప్పిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీకి మంచి పేరు తీసుకొస్తానని నేను తెలియజేసుకుంటున్నా రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్లో బీసీలు బిజెపి వైపు మళ్ళించే విధంగా ప్రయత్నం చేస్తానని తెలియజేసుకుంటూ నాకు సహకరించిన భారతీయ జనతా పార్టీ నాయకులు అందరికి కూడా నా హృదయపూర్వక అభినందనలు మీ - బలివాడ శివకుమార్ పట్నాయక్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి



2. TDP, జనసేన సమిష్టి సమావేశంలో పాల్గొన్న సదాశివుని రాంబాబు, నరసన్నపేట.


భారతీయ జనతా పార్టీ
మహిళా మోర్చా - ఆంధ్రప్రదేశ్
BJP MAHILA MORCHA
Andhra Pradesh
NIRMALAKISHORE BOLLINA
State President
Cell : 94911 73813
BJP STATE OFFICE:
Vijayawada
Dt. 15 Oct 2023

| | | |
|---|---|---|
| Bharatiya Janata Party - Andhra Pradesh | | |
| State Mahila Morcha Executive | | |
| 1 | Smt. Chandramma | Parvathipuram |
| 2 | Smt. P. Surya Kumari | Srikakulam |
| 3 | Smt. J. Bhuvaneswari | Visakhapatnam |
| 4 | Smt. Chandana | Kakinada |
| 5 | Smt. Koyya Venkata lakshmi | Rajamundry |
| 6 | Smt. G. Suryakumari | Narsapuram |
| 7 | Smt. Sivaraju Vasundhara | Eluru |
| 8 | G. Padmini | Machilipatnam |
| 9 | Smt. Kanuru Madhavi | Machilipatnam |
| 10 | Smt. G. Seetha Devi | Narsaraopeta |
| 11 | Smt. S. Neeraja | Bapatla |
| 12 | Smt. Geeta Vijayasri | Nellore |
| 13 | Smt. Y. Manjula | Tirupati |
| 14 | Smt. Vijaya | Vijayawada |
| 15 | Smt. M. Annapurna | Chittor |
| 16 | Smt. N. Vijayalakshmi | Kadapa |
| 17 | Smt. Naga Sreekalyani | Kadapa |
| 18 | Smt. Usharalakshmi | Nandayala |
| 19 | Smt. N. Sri Lakshmi | Nandayala |
| 20 | Smt. Chandrakala Rayal | Ananthapuram |
| 21 | Smt. P Amrutha Yadav | Hindupur |
| State Mahila Morcha Special Invitees | | |
| 1 | Smt. Ratna Kumari | Visakhapatnam |
| 2 | Smt. Prema Kumari | Visakhapatnam |
| 3 | Smt. Y. Rajya Lakshmi | Amalapuram |
| 4 | Smt. Korada Lakshmi Tulasi | Kakinada |
| 5 | Smt. Ramana Kumari | Rajamundry |
| 6 | Smt. Dhana Lakshmi | Machilipatnam |
| 7 | Smt. Bollapragada SriDevi | Guntur |
| 8 | Smt. Sasarala Sarojini | Ongole |
| 9 | Smt. S. Lavanya | Kadapa |

(Bollina Nirmala Kishore)
BJP State Mahila Morcha President

3. విశాఖపట్నం వాస్తవ్యురాలు, శిష్టకరణం ప్రముఖ రాజకీయ నాయకురాలు అయిన శ్రీమతి గొడబ ప్రేమ కుమారి పట్నాయక్ గారు భారతీయ జనతా పార్టీ, ఆంధ్రప్రదేశ్ మహిళా మోర్చా స్టేట్ ఆఫీస్ బేరర్స్ జాబితాలో స్టేట్ మహిళా మోర్చా స్పెషల్ ఇన్వైటీ గా నియమితులయినందుకు అభినందనలు.



4. విశాఖపట్నం నుంచి కొత్తగా మొదలైన వారణాసి ట్రైన్ ప్రారంభోత్సవంలో శ్రీమతి కూరాడ పావని, శ్రీ జి.వి.ఎల్ తో.

## డిసెంబర్ 10 న శ్రీకాకుళం సంఘం పిక్నిక్











శ్రీకాకుళం శిష్టకరణ సంఘం నిర్వహణ లో డిసెంబర్ 10 వ తేదీన కార్తీక వనభోజన మహోత్సవాన్ని జరపాలని సంఘం సన్నాహాలు చేస్తున్నారు. ఈ విషయంపై నిర్వహించిన సమావేశంలో సంఘ సభ్యులు కార్యాచరణ చేశారు. అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు పొలుమహంతి ఉమామహేశ్వర రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బలివాడ మల్లేశ్వర రావు, జిల్లా అద్యక్షులు డబ్బీరు శ్రీనివాసరావు (వాసు), పట్టణ అధ్యక్ష, కార్యదర్శిలు బెహరా రామచంద్రరావు, ఆర్.వి.ఎన్ శర్మ, గౌరవ సలహాదారులు డాక్టర్ ఆరికితోట కనకరాజు, సుందరిగారి సంజీవ రావు, సదాశివుని అప్పారావు మాస్టర్, ఎస్.వి.డి మురళీ తదితరులు మాట్లాడుతూ సంఘ ఐక్యతక, సామాజిక భవన నిర్మాణం, నిధుల సేకరణ, కార్తీక వనభోజన మహోత్సవం తదితర అంశాలపై చర్చించారు. హోటల్ ఎస్.వి.డి, గజపతి కేటరింగ్, సాయి కర్రీ పాయింట్ అధినేతలు కాంట్రాక్టర్ రుద్రమహంతి కామేశ్వర రావు (బుజ్జి) వారి సహకారాన్ని అందిస్తామని హామీ ప్రకటించారు.

## తుని కార్తీక వన కార్యక్రమానికి హాజరైన రాజమండ్రి సభ్యులు





శిష్టకరణ సంక్షేమ సంఘం, తుని వారి ఆహ్వానం మేరకు, వారి కార్తీక వన సమారాధన కార్యక్రమానికి రాజమండ్రి శిష్టకరణ సేవాసమితి నుండి గౌరవ అధ్యక్షులు పి.ఎస్.ఎస్ ప్రకాష్ రావు (రవి), అధ్యక్షులు శ్రీ శేఖరమంత్రి శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీ రేగులవలస రాజేష్, కోశాధికారి శ్రీ పట్నాయకుని దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీ డబ్బీరు ఆనంద్, ఉపాధ్యక్షులు శ్రీ డబ్బీరు విజయ్ దివాకర్, ఉపాధ్యక్షులు శ్రీ పక్కి గంగాధర్, కార్యవర్గ సీనియర్ సభ్యులు శ్రీ జగ్గుమంత్రి సత్యనారాయణ, శ్రీ రఘుపాత్రుని సాయిబాబా (ఓబీసీ కన్వీనర్), శ్రీ కె.వి.ఆర్ రవికుమార్, శ్రీ డబ్బీరు దివాకర్, జాయింట్ ట్రెజరర్ శ్రీ కంటిమహంతి రాజేష్ హాజరయ్యారు.

తుని పాయకరావుపేట శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా ఎన్నిక కాబడిన శేఖరమంత్రి శ్రీనివాస్ పట్నాయక్ (ఎలమంచిలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు) గారికి అభినందనలు.

## కలెక్టర్ సమావేశంలో శిష్టకరణ కులగణన పై వివరణ

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శ్రీకాకులంలో జరిగిన కులం గణనకు సంబంధించి జరిగిన సమావేశంలో శిష్టకరణం కులానికి సంబంధించి కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ మాట్లాడారు. జిల్లాలో కొన్నిచోట్ల శిష్టకరణ కులస్తులు తెలియక పట్నాయక్స్ అని చెబుతున్నారని వారిని కూడా శిష్టకరణ కులస్తులుగా గుర్తించి సెన్సస్ లో నమోదు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

## రైల్వే శిష్టకరణ ఆత్మీయ సమ్మేళనం



రైల్వే శిష్టకరణం ఉద్యోగులు మరియు రిటైర్డు ఉద్యోగుల సంక్షేమ సంఘం వారు 29-10-2023 ఆదివారంనాడు విశాఖపట్నంలో మా రైల్వే గృహం ఆవరణలో ఆత్మీయ కలయికను ఘనంగా జరుపుకున్నారు.





# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## కంచరపాలెం అసోసియేషన్ కార్తీక వన సమారాధన గ్రాండ్ సెక్సస్

19-11 న ఎన్నో పెళ్లిళ్ల హడావుడితో పాటు, భారత్, ఆస్ట్రేలియ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ఉన్నాకూడా, వాటి ప్రభావం ఉంటుంది అనుకుని భయపడ్డా, ఉన్నదల్లా ఆదివారం సెలవు దినం, అదొక్కటే మనకు అనుకూలం, అయితే కొంతమంది పెదవి విరుపు విరిచి ఈ కార్యక్రమం సక్సెస్ కాదు అన్న వారి మాటలు నిజం కాదని, ఈ ప్రభంజనం చూస్తే అర్ధమయింది. ఉదయం 9 గంటలకు మాధవదారలోని, మామిడి తోట దరి, ఉసిరి చెట్టు కింద.. కార్తీక దీపారాదన, వేద ఆశీర్వాదములతో ప్రారంభమై, ఈ కార్యక్రమం సరిగ్గా 12 అయ్యే సరికి సభాస్థలి మొత్తం నిండి పోయింది.

ఈ కార్తీక సమారాదన కార్యక్రమము ఒక వైపు కీలక రిసెప్షన్ విభాగం, దాని ప్రక్కన మెగా వివాహ పరిచయ వేదిక, ప్రక్కనే నిష్ణాతులైన వైద్యులు చే మెగా వైద్య శిబిరం, ప్రక్కనే ఆటపోటీలతొ అలరించిన మహిళా ప్రభంజనాలు ప్రాంగణం దద్దరిల్లె ప్రేరణ నింపింది.

ఇటు అత్యాద్మికంతొ కార్యక్రమం ప్రారంభమై, అటు సమాజిక రాజకీయ సంఘ నాయకుల తాకిడి ఎక్కువ అయి విషయ పరిజ్ఞానం తొ చేసిన ప్రసంఘాలు మహిళలను కూడా ఇట్టే ఆకట్టుకున్నాయి. ఇక ఆటపాటల తొ పిల్లలు, జింక పిల్లలలా పరుగు పెడుతూ, పెద్దారికాన్ని కలబోసి ఈ జనరేషన్ పిల్లల మనసును చూసి చూడముచ్చట అనిపించింది. ఒక ప్రక్కన మెడికల్ హెల్త్ క్యాంపు, మరో ప్రక్కన అందరు ఎదురు చూస్తున్న మెగా వివాహ పరిచయ వేదిక, మరోప్రక్కన మహిళలకు ఆకర్షవంతమైన ఆటలు బహుమతిలు. ప్రతీ మహిళా ముఖంలో ఆనంద తరంగాలు కనిపించాయి.

ఇంతటి ఘన కార్యక్రమానికి అతిదులుగా వచ్చి ఆతిధ్యం అందుకున్న ఆంధ్రప్రదేశ్ మెట్రో ఏం.డి. గౌ యూ.జె.ఎం రావు గారు, అన్ని తానై రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం, విశాఖ శిష్టకరణ సేవా సంఘం సంయుక్తంగా నిర్వహించిన అతిధి సత్కార కార్యక్రమం వచ్చే ప్రతీ సేవా నాయకుల సత్కారం ఘన విజయమైంది. ముఖ్య అతిధిగా విచ్చేసిన గౌ ఏంపి జీ.వి.ఎల్ నరిసింహారావు శిష్టకరణాలకి త్వరలో ఒక శుభవార్త వింటారని చెప్పకనే చెప్పారు. మరో ముఖ్య వై.సి.పి నాయకులు కేకే రాజు, జనసేన నాయకులు కందుల నాగరాజు, పాల్గొని శిష్టకారణాలకి తగు ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ డబ్బీరు కృష్ణారావు హాజరై, జి వి ఎల్ నరిసింహారావు గారి శుభ వార్తకు మరింత బలం చేకూర్చే సమాధానం అందించారు. అనంతరం ఆల్ ఇండియా శిష్టకరణ సంఘం కోశాదికారి స్వర్గీయ గుమ్మా ఉమాశంకర్ ఈ మద్య పరమపదించి నందుకు సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. సర్వ శ్రీ బద్రిమహంతి వెంకటరావు, డోంకాడ అనంత ప్రసాద్, డబ్బీరు రమణ మూర్తి, కొట్టక్కి వెంకటేశ్వర రావు గారు, ఉరిటి పార్వతీశ్వరరావు, డబ్బీరు వెంకటరావు, బగ్గాం సుధాకర్, వీ.టీ ప్రసాద్, బాసూరి శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, పి ఎన్ మూర్తి పట్నాయక్, యూ.జె.ఆర్ పట్నాయక్, శ్రీమతి రమామణి, శర్వాణి, సంధ్యా, మోహన్ రావు, గిరీష్ పట్నాయక్, శివాజీ పట్నాయక్, వప్పంగి శ్రీధర్, కోడూరి రామకృష్ణ, గర్భం రాజేంద్ర ప్రసాద్, గండ్రేటి సత్యారావు, కామేశ్వరి, ప్రవీణ్, సదాశివుని లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

సదాశివుని లక్ష్మణరావు గారికి ప్రత్యేక ధన్యవాదములు. అలాగే జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గొడబ ప్రభాకర్ దాస్ ఉదయం పూజలో పాల్గొన్నారు. శిష్టకరణ ప్రముఖులు శ్రీ బి.ఆర్.ఏం పాత్రో, కే.వి.ఎస్ పట్నాయక్, బగ్గాం విద్యా సాగర్, తిలక్ పట్నాయక్, బాల పట్నాయక్, సన్ మూర్తి, రఘుపాత్రుని వసంతరావు, గండ్రేటి శ్రీనివాస్,







ఆర్.వీ రమణ మూర్తి, రఘపాత్రుని శ్రీనివాస్, జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు డబ్బీరు శ్రీకాంత్, కరకవలస గౌరి ప్రసాద్, డబ్బీరు గాయత్రీ, సి.హెచ్ కవిత గాజువాక సంఘం అధ్యక్షులు బలివాడ సత్యారావు, నాగుమంత్రి వెంకటేష్, శివ్వం రమేష్, మణిపాత్రుని సత్యన్నారాయణ, మొదటి నుండి క్రీడా విభాగంలో కీలక పాత్ర తీసుకున్న శ్రీ బగ్గాం కూర్మారావు, శిష్టకరణ యువత అధ్యక్షులు మానాపురం సురేష్ కుమార్, కవులు వాడడ చంద్రశేఖర్, బగ్గాం శ్రీనివాస్, పట్నాయకుని రామకృష్ణ (రామ తాత) తదితర శిష్టకరణ బంధువులు సుమారు 1,000 మంది వరకు పాల్గొన్నారు.

సాయంత్రం 5 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగి, ఆటలలో గెలిచే వారికీ బహుమతులు అందించి, ఆనందాల కార్తీక పిక్నిక్ సుఖాంతామైంది.

అని పిక్నిక్ సమన్వయకర్త శ్రీ బలివాడ హరిబాబు వెల్లడించారు. వారికి ' లేఖ ' అభినందనలు.



## ప్రతిభ చూపిన డాక్టర్ శ్రీకాంత్ విద్యార్థులు

2023 జులై లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన వార్షిక పరీక్షలలో తమ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు డాక్టర్ రఘుపాత్రుని శ్రీకాంత్ తెలిపారు. భరతనాట్యం డిప్లొమా కోర్సులో ముగ్గురుకు డిస్టింక్షన్, ముగ్గురుకు ఫస్ట్ క్లాస్, కూచిపూడి డిప్లొమాలో ఒకరికి డిస్టింక్షన్, ఇద్దరికి ఫస్ట్ క్లాస్, కూచిపూడి సర్టిఫికేట్ కోర్సులో ఒకరికి ఫస్ట్ క్లాస్ వచ్చినట్లు అయన అన్నారు.



## త్వరలో శుభవార్త – జీవియల్



23-11-2023 నాడు శ్రీకాకుళం పట్టణం విచ్చేసిన గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి.వి.యల్ నరసింహారావుగారిని శిష్టకరణం, సొండి, కళింగవైశ్య, తూరుపు కాపు మరియు అరవల కులసంఘాల నేతలు సంఘటితంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. వివిధ కులసంఘాల నాయకులు మాటాడుతూ తమ తమ కులాలను కేంద్ర ఓబిసి జాబితాలో చేర్పించే విషయంగా శ్రీ జి.వి.యల్ గారు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాటాడుతూ, శ్రీ జివియల్ గారు మన కులాలకు ఆశాకిరణమని, ఓబిసి సాధన త్వరలో సాధ్యమయే అవకాశముందని తెలిపారు. శ్రీ జీవియల్ మాటాడుతూ త్వరలో ఈ కులాలవారు శుభవార్త వింటారని సభ్యుల కరతాళధ్వనుల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా నలుమూలల నుండి శిష్టకరణం, సొండి, కళింగవైశ్య, తూరుపుకాపు మరియు అరవల సామాజికవర్గాల సభ్యులు హాజరయారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## శిష్టకరణ సేవ సమితి, రాజమహేంద్రవరం వారి ఆహ్వానం

ఓం
**శిష్టకరణ సేవా సమితి - రాజమహేంద్రవరం**
**రిజిష్టర్డ్ నెం.: 77/2016**

**కార్తీక సమారాధన (వనభోజనములు) ఆహ్వానం**
**మరియు సర్వ సభ్య సమావేశము**

తేది : ది.03-12-2023 (ఆదివారం)
సమయం : ఉదయం 6.30 గంటల నుండి
స్థలం. : పుల్లయ్యగారి మామిడితోట, బూరుగుపూడి గ్రామం
(రాజమండ్రి నుండి వెళ్తుంటే ఎయిర్‌పోర్ట్ మెయిన్ గేటు ముందు తోట)

**కార్యక్రమ వివరములు**

| | |
|---|---|
| ఉదయం 6.30 గంటలకు | : శ్రీ రమా వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రతం మరియు.కార్తీక దామోదరుని పూజ |
| ఉదయం గం॥ 8 నుండి గం॥ 11 వరకు: | అల్పాహారం |
| ఉదయం గం॥ 9 నుండి గం॥ 11 వరకు: | ఆటల పోటీలు |
| మధ్యాహ్నం 12 గంటల నుండి | : విందు భోజనములు |
| మధ్యాహ్నం గం॥ 1-30 నుండి | : సర్వసభ్య సమావేశము - పరిచయాలు, నూతన కార్యవర్గం ఎన్నిక, అధ్యక్షుని తొలి పలుకులు, కార్యదర్శి నివేదిక, కోశాధికారి నివేదిక |
| సాయంత్రం 3.30 గంటలకు | : తేనీటి విందు |
| సాయంత్రం 4 గంటలకు | : బహుమతి ప్రదానం |
| సాయంత్రం 4 గంటలకు | : వందన సమర్పణ |

ప్రేమతో ఆహ్వానించువారు:
**శిష్టకరణ సేవా సమితి**
రాజమహేంద్రవరం

**గమనిక**

1. ప్రతములో పాల్గొనదలచిన దంపతుల పేర్లను కమిటీ సభ్యులైన పక్కి గాంధీ గారికి ముందుగా తెలియజేయవలెను.
2. ఆటల పోటీలు ఖచ్చితముగా 9 గంటలకు ప్రారంభమగును. (పిల్లలు మరియు పెద్దలు అందరూ ఉత్సాహంగా పాల్గొనవలెను)
3. 2023 సం॥లో 10వ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన ఒకరికి డప్పీరు విజయదివాకర్ గారిచే విద్యా ప్రోత్సాహక బహుమతి ఇవ్వబడును

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:**

96521 92457, 92481 73281, 93466 10714, 94924 92923.
పూజా సమాచారము కొరకు : 95502 11666 (పక్కి గాంధీ గారు). 99895 73013.
కల్చరల్ సమాచారము కొరకు : 440113365, 93980 22960. 99595 89220, 70952 23203, 74163 42678.

## గరివిడి కార్తీక సమారాధన

శిష్టకరణాలు అంతా ఐకమత్యంతో ఉండాలని, ఐకమత్యంతోనే ఏదైనా సాధించగలమని శిష్టకరణాల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.పి. గౌరీశ్వరరావు అన్నారు. గరివిడిలో గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాల శిష్టకరణాల కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో శిష్టక రణాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి బీసీ జాబితాలో చేర్చితే, మళ్లీ ఆయన తనయుడు జగన్ మోహన్‌రెడ్డి ఓబీసీలో చేర్పించేందుకు సిఫార్సు చేశారని తెలిపారు, అనంతరం వనభోజనాలు చేశారు. పిల్లలు, పెద్దలు సందడిగా గడిపారు. ఆ సంఘం జిల్లా కోశాధికారి వాండ్రంగి వెంకటేష్, ఉపాధ్యక్షుడు లావర ప్రభాత్‌కుమార్, మూడు మండలాల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పార్వతీపురం వనభోజన ఆహ్వానం

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా 3 డిసెంబర్ 23 పార్వతీపురం శిష్టకరణ సంక్షేమ సంఘం కార్తీక వన భోజన కార్యక్రమాన్ని శ్రీ బెలగా జయప్రకాష్ నారాయణ్ (జయ బాబు ) ప్రోత్సాహంతో నిర్వహిస్తుంది.

తేదీ: 03/12/23.

స్థలం: సీతారామ పురం తోట, హార్టికల్చర్ బస్ స్టాప్ సమీపాన (గత ఏడాది జరిగిన తోటలోనే).



కావున పార్వతీపురం పట్టణం, పార్వతీపురం రూరల్, గురుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మ వలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన శిష్టకరణాలకు స్వాగతం. వివరాలకు 9441162350,7780616493,9440706156 సంప్రదించగలరు.

## కూర్మన్నపాలెం అసోసియేషన్ సమ్మేళనం

సేవే పరమావిధిగా కూర్మన్నపాలెం శిష్టకరణాల అసోసియేషన్ ముందుకు సాగుతుందని కార్యదర్శి డి.సత్యారావు అన్నారు. సంతమామిడి తోట కార్యాలయం వద్ద అసోసియేషన్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రతి శుభ సందర్భాన్ని ఓ వేడుకగా నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే నెల 17న అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనాన్ని వేదుల్లనరవ ప్రాంతంలోని తోటలో నిర్వహించనున్నామన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సమ్మేళనం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పేద ప్రజలకు సహాయం, సంఘం సభ్యులకు ఆపద వస్తే అందరి సహకారంతో ముందుకు సాగుతున్నామన్నారు. సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని, ఓబీసీ సాధనే లక్ష్యంగా అందరూ ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో అధ్యక్షుడు గంగవరంగోపి, ప్రతినిధులు డప్పీరు గురునాధం, కె. రవీంద్ర, శేఖరమంత్రి శ్రీనివాసరావు, జె.ఎస్.పి పట్నాయక్, ఎస్ నమీర్, ఎస్ నరసింహారావు, మానాపురం శివాజీపట్నాయక్, పిపార్వతీశం, ఎం.పి సాయికృష్ణ, ఎం శ్రీనివాస్ పట్నాయక్, ఎన్ శ్రీనివాస్, ఎస్ శంకర్, ఎస్ వరలక్ష్మి, డి కళ్యాణి పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## శ్రీ బి.ఎస్.కె పట్నాయక్ కు ఆత్మీయ సన్మానం



శిష్టకరణం రాజకీయ నాయకుడు, ఉపాధ్యక్షుడు, ఎ.పి శిష్టకరణ సంఘం (63/1979), ప్రధాన కార్యదర్శి, కృష్ణా జిల్లా శిష్టకరణ సంఘం, ఎన్.టి.ఆర్ జిల్లా బి.జె.పి ఓ.బి.సి మోర్చా అధ్యక్షుడు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్‌ను, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బి.జె.పి ఓ.బి.సి మోర్చా కోశాధికారిగా ఎన్నికైన సందర్భంగా 22-11-2023న విజయవాడ పద్మావతి హోటల్‌లో, ఎ.ఐ.ఎస్.కె.ఎ అధ్యక్షులు శ్రీ డి.వి.కృష్ణారావు, ఎ.పి.ఎస్.కె.ఎ అధ్యక్షులు శ్రీ P ఉమామహేశ్వరరావు మరియు శిష్టకరణం ఇతర నాయకులు ఘనంగా సత్కరించారు. 22-11-2023న విజయవాడలోని మాడపాటి సత్రంలో స్వర్గీయ గుమ్మా ఉమాశంకర్‌రావు గారి సంతాపసభను ఘనంగా నిర్వహించేందుకు ఆయన చేసిన కృషికి అతిథులు అభినందనలు తెలిపారు.

హాజరైన శిష్టకరణం నాయకులు శ్రీ డి.వి.కృష్ణారావు, శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, సదాశివుని లక్ష్మణరావు, శ్రీ అక్కుమహంతి రాజా, శ్రీ డొంకాడ అనంత ప్రసాద్, శ్రీమతి కూరాడ పావని, శ్రీ బలివాడ హరిబాబు, శ్రీ శేఖరమహంతి హేమసుందర్, శ్రీ కాంతిమహంతి హేమసుందర్, శ్రీ కాంతిమహంతి రాముని పాటేశ్వర రావు, శ్రీ పి.వి. నరేంద్ర, శ్రీ ఏలూరి రమేష్, శ్రీ డివి ఆర్ మూర్తి, శ్రీ డి నరేష్, శ్రీ బాసంగి తిరుపతి రావు, శ్రీ సాలూరు మోహన్ రావు, శ్రీ మణిపాత్రుని సత్యనారాయణ మరియు ఇతరులు.

హృదయపూర్వక అభినందనలు. జాతీయ పార్టీలో మరిన్ని అవార్డులు మరియు ఉన్నత పదవులకు శుభాకాంక్షలు.

## శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో శ్రీ సత్యసాయి జయంతి వేడుక



భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధనలు అనుసరణీయమని రాజ్యసభ సభ్యులు జి.వి.ఎల్. నరసింహారావు అన్నారు. అల్లిపురం శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో జరిగిన శ్రీ సత్యసాయి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశాఖపట్నం జిల్లా శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో ఏపీ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ కే. అనుషా పట్నాయక్ మాట్లాడుతూ ప్రేమే దైవం, సేవే మార్గం అని బోధించి ఆచరించిన మహనీయులు శ్రీ సత్య సాయిబాబా అన్నారు. కార్పొరేటర్ కే. నాగరాజు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా ఆచరించిన సేవా మార్గాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర శిష్టకరణ సంఘం సలహాదారులు కే. నాగేశ్వరరావు, అధ్యక్షులు ఎస్.ఎన్.కే. మహంతి, అఖిల భారత శిష్ట కరణ సంఘం అధ్యక్షులు కే. వెంకటేశ్వర బెనర్జీ, జిల్లా శిష్టకరణ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ మూర్తి, గౌరవ అధ్యక్షులు డా. సుధాకర్ పట్నాయక్, కోశాధికారి డి. హరనాథ్, రాష్ట్ర సంఘం నాయకులు జె. ఉమామహేశ్వరరావు, డి. ప్రశాంతి పట్నాయక్, బి. శ్రీనివాస్, డి. శ్రీనివాస్, కే. చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కరణం శిష్టకరణాల కార్తీక వన భోజన కార్యక్రమం

కార్తీక మాసం, కార్తీక పౌర్ణమి రోజున సర్వ శ్రీ అవిలాల శ్రీధర్, కరణం నిరంజన్ బాబు, కరణం ఏడుకొండలు నిర్వహించిన కరణం శిష్టకరణం కులస్తుల ఆత్మీయ సమావేశం మరియు కార్తీక వనభోజన కార్యక్రమం వెదుళ్ళ చెరువు గ్రామం, రేణిగుంట నందు వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ ఓంకార జ్యోతిర్లింగేశ్వర ఆలయం నందు అధ్యంత భరితం కోలాహలంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత శిష్టకరణం అధ్యక్షులు డివి కృష్ణారావు, అఖిల భారత శిష్టకరణం నాయకులు, కృష్ణా జిల్లా శిష్టకరణం నాయకులు, భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి అయిన బి.ఎస్.కే పట్నాయక్ గారు, అఖిల భారత శిష్టకరణం సంఘ ఉపాధ్యక్షులు శ్రీ డి.వి రమణమూర్తి , అఖిల భారత శిష్టకరణం నాయకులు మరియు న్యాయవాది శ్రీ తిరుపతి రావు విచ్చేసి కరణం మరియు శిష్టకరణం ఒక్కటేనని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కరణం మరియు శిష్టకరణం కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

ముందుగా వెదుల్ల చెరువు లో ఉన్న శ్రీశ్రీశ్రీ ఓంకార జ్యోతి లింగేశ్వర స్వామికి మరియు అమ్మవారికి రుద్రాభిషేకం నిర్వహించి తర్వాత 30 అడుగుల శివలింగానికి అందరి దగ్గర అభిషేకం నిర్వహించి అలంకరించి తదుపరి సమావేశం నందు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు శ్రీ డివి కృష్ణారావు ప్రసంగిస్తూ కరణం శిష్టకరణం రెండు ఒకటేనని కరణం శిష్టకరణం ఐక్యవేదిక వారు నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తాము తోడుంటామని సంపూర్ణ మద్దతు తెలిపారు. తర్వాత శ్రీ బి.ఎస్.కే పట్నాయక్ మాట్లాడుతూ విజయవాడ నందు మీరు తలపెట్టిన ప్రతి కార్యక్రమానికి తాము సహాయ పడతామని భరోసా ఇచ్చారు. డి.వి రమణ మూర్తి గారు కరణాలుగా ఉన్న ప్రతి ఒక్కరూ అభివృద్ధి పదంలో నడవాలంటే ఐక్యతగా ముందుకు సాగాలని హితవు పలికారు.

ఈ సందర్భంగా శ్రీ అవిలాల శ్రీధర్ ను, శ్రీ బి.ఎస్.కే పట్నాయక్ ను ఘనంగా సత్కరించారు.



## సి.సి. కెమెరాల పనుల కోసం రెఫెరెన్సు

విశాఖపట్నానికి చెందిన శ్రీ మానాపురం రోహిత్ పట్నాయక్‌కు సి.సి. కెమెరా వ్యాపారం ఉంది.

ఎవరికైనా అవసరమైతే దయచేసి అతనిని 9493414503 వాట్సాప్ లో సంప్రదించండి లేదా కాల్ చేయండి.

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి ల్లో సర్వీస్ చేయగలరు.



# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## మరి ఇక సెలవు...



అఖిల భారత శిష్టకరణం సంక్షేమ సంఘం కోశాధికారి, ఉమ్మడి కృష్ణాజిల్లా శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు, సంఘ సంస్కర్త లయన్ శ్రీ గుమ్మా ఉమా శంకర్ పట్నాయక్ 13/11/23 తెల్లవారు జామున మృతి చెందారు. భౌతిక కాయాన్ని ఐస్క అధ్యక్షులు శ్రీ డబ్బీరు కృష్ణారావు, శ్రీ డబ్బీరు వెంకట మూర్తి, స్థానిక విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి చంటి, బీ.జే.పీ ఓ.బీ.సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.యస్.కె పట్నాయక్ గారు, రాష్ట్ర టీడీపీ శిష్టకరణ సాధికార సమితి అధ్యక్షులు అక్కుమహంతి రాజా, శ్రీ శ్రీనివాస్ వీణం, వైసీపీ నాయకులు విద్యాధర రావు, బీసీ ఇంటర్నేషనల్ అసోసియేషన్ చైర్మన్ యస్.వీ రావు, లయన్ లీడర్ సీ.సీ కేశవరావు, డాక్టర్ కోలా విజయ శేఖర్, విజయవాడ మెడికా క్లబ్ మెంబర్స్, లయన్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెంబెర్స్ మరియు శిష్టకరణ నాయకులు, బంధుమిత్రులు, అశేష అభిమానుల ఘన నివాళులు అర్పించారు.

15 న అంతిమ యాత్ర ఉదయం 9 గం..లకువిజయవాడ వన్ టౌన్ లోని వారి స్వగృహం నుండి జరిగింది.

సర్వ శ్రీ బలివాడ హరిబాబు, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, బి.ఆర్.ఎం. పాత్రో, బలివాడ సత్యారావు, ప్రభాకర దాసు, మురళీ భగవాన్, అరికతోట చంద్రమౌళి, సన్‌మూర్తి, కూరాడ పావని, సదాశివుని లక్ష్మణరావు, తిలక్ పట్నాయక్, దశిమంత్రి నరేష్, మంత్రి నర్సింహారావు, అవిలాల శ్రీధర, లేఖ జె.వి. చంద్రబాబు తదితరులు సంతాపం ప్రకటించారు.

(సమగ్ర నివేదిక తరువాతి భువన కరణం పేజీలలో)



## సంస్మరణ సభలో ఎమ్మెల్యే నివాళి

లయన్స్ క్లబ్ సభ్యుడిగా, శిష్టకరణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా గుమ్మ ఉమాశంకర్ సేవలు ఆదర్శనీయమని పశ్చిమ విజయవాడ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. పాతబస్తీలోని మాడపాటి సత్రంలో నిర్వహించిన ఉమాశంకర్ సంస్మరణ సభలో అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షులు కృష్ణారావు, భాజపా నాయకులూ శివ కుమార్ పట్నాయక్‌లతో కలసి ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు నివాళులర్పించారు.

శిష్టకరణం నాయకులు శ్రీ డి.వి.కృష్ణారావు ,శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు , శ్రీ సదాశివుని లక్ష్మణరావు శ్రీ అక్కుమహంతి రాజా , శ్రీ డొంకాడ అనంత ప్రసాద్ , శ్రీమతి కూరాడ పావని , శ్రీ బలివాడ హరిబాబు , శ్రీ శేఖరమహంతి హేమసుందర్ , శ్రీ కాంతిమహంతి హేమసుందర్ , శ్రీ కాంతిమహంతి రాముని పాటేశ్వర రావు , శ్రీ పి.వి. నరేంద్ర , శ్రీ ఏలూరి రమేష్, శ్రీ డివిఆర్మూర్తి , శ్రీ డి నరేష్ , శ్రీ బానంగి తిరుపతి రావు , శ్రీ సాలూరు మోహన్ రావు , శ్రీ మణిపాత్రుని సత్యనారాయణ మరియు ఇతరులు.



## యన్.సి.బి.సి చైర్మన్ ను కలిసిన శ్రీ జి.వి.ఎల్

గౌరవ రాజ్యసభ సభ్యులు శ్రీ జి.వి.యల్ నరసింహారావు ఉత్తరాంధ్రలోని శిష్టకరణాలు, సొండి, కళింగవైశ్య మరియు తూర్పుకాపుల ఓబిసి విషయంగా 28-11-2023 నాడు యన్.సి.బి.సి చైర్మన్ గారిని కలిసి వారి సిఫార్సులతో ఫైలును పార్లమెంటుకు పంపించినందుకు సర్వదా కృతజ్ఞులమై ఉంటాము. త్వరలో శిష్టకరణం ఓబిసి కల సాకారమవుతుందని ఆశిస్తున్నాము. మరోసారి యావత్ శిష్టకరణాలందరి తరపున శ్రీ జివియల్ కి హృదయపూర్వక ధన్యవాదాలు.



## శ్రీ జి.వి.ఎల్ చే మెగా వివాహ వేదిక పుస్తకావిష్కరణ

కార్తీక వనసమారదన సందర్భంగా, మెగా వివాహ పరిచయ వేదిక పుస్తకావిష్కరణ గౌ. రాజ్యసభ సభ్యులు శ్రీ జి.వి.యల్ నర్సింహారావు చేతులు మీదుగా జరిగింది.

ఈ బుక్ లో ఉండే వివరాలు విజయనగరం లో జరిగిన వివాహ వేదికలో నమోదు చేసిన వధూవరుల వివరాలు, వేదిక వద్దకు వచ్చిన ప్రతీ ఒక్కరికి ఉచితంగా అందజేసారు.

హాజరు కాలేని వారు, వధూవరుల PDF కోసం 94947 45837ను సంప్రదించండి.

*- బలివాడ హరిబాబు*



## శిష్టకరణం యువత క్యాలెండరు పంచాంగం - విన్నపం




నూతన సంవత్సర శుభాకాంక్షలతో, 2024 క్యాలెండర్ మరియు పంచాంగం కలిపి ప్రింట్ చేస్తూ ఉన్నాము.ఈ పుస్తకంలో మన కుటుంబానికి సంబంధించిన వ్యక్తులు నిర్వహిస్తున్న బిజినెస్ లు గురించిన వ్యాపార ప్రకటనలు, ఇవ్వమని మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తూ ఉన్నాము.

ఈ పుస్తకంలో మనం చేస్తూ ఉన్న కార్యక్రమాలు వివరాలను ఫోటోలతో సహ ప్రకటిస్తూ ఉన్నాము. వ్యక్తిగతంగా ఎవరైనా తమ కుటుంబ ఫోటోలను లేదా తమ ఫోటోలను ఈ పుస్తకంలో పబ్లిష్ చేయించుకోవాలనుకుంటే, పూర్తిగా కలర్లో ప్రచురించబడే ఈ పుస్తకం 5000 కాపీలు ముద్రిస్తున్నాము. దీంట్లో మీరు కూడా భాగస్వాములు అవ్వండి. మిగతా వివరాలకు సంప్రదించండి ఎం.ఎస్.కె, వీరబాబు, రవికాంత్ & టీమ్ 7569340298.

*- మానాపురం సురేష్*

# సౌభ్రాతృత్వ పుట — ఇతర రాష్ట్రాలు

ఛత్తీస్గఢ్

## చరోడా-భిలాయ్ అసోసియేషన్ పిక్నిక్

కార్తీక మాసం సందర్భంగా 19.11.2023న శ్రీ భూతేశ్వర్ ఆలయం మరియు ఘటా రాణి ఆలయంలో శిష్టకరణం అసోసియేషన్, చారోడ/భిలాయ్ ఆధ్వర్యంలో శ్రీ నాగుమంత్రి మహేశ్వర్ ప్రెసిడెంట్, శ్రీమతి అనిత పట్నాయక్ w/o శ్రీ సుందర్ పట్నాయక్, K.K.Patnaik ఆధ్వర్యంలో పిక్నిక్ విజయవంతంగా నిర్వహించబడింది. పిక్నిక్ హాజరై గ్రాండ్ సక్సెస్ కోసం సపోర్ట్ చేసిన అందరికీ చాలా ధన్యవాదాలు. హాజరైన సభ్యులు:--

శ్రీ కె కృష్ణ పట్నాయక్, శ్రీ ఆర్ లక్ష్మణ్ రావు, శ్రీమతి ఎం మంజు, శ్రీ ఎం సుందర్ పట్నాయక్, శ్రీ పి తిరుమల కుమార్, శ్రీ పి రత్నాకర్ మరియు అతని కుటుంబ సభ్యులు, శ్రీ బి రమణారావు, శ్రీ ఆర్ రమేష్, శ్రీ పి కృష్ణారావు, శ్రీ ఆర్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు



ఈ సందర్భంగా శ్రీ నాగుమంత్రి మహేశ్వర్, మన శిష్టకర్ణం సమాజం చరోడా, భిలాయ్‌కు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు. P. సాయి సుధా d/o P తిరుమల్ కుమార్ మరియు K సుదర్శన పట్నాయక్ s/o K కృష్ణ పట్నాయక్ కు మొమెంటో,

## రాయ్‌పూర్‌లో టీచర్స్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్

2023 అక్టోబరు 26, 27న శ్రీ రమేష్ పట్నాయక్ రాయ్‌పూర్‌లోని యిప్పీ స్కాలర్స్ గురుకులంలో రెండు రోజుల టీచర్స్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఉపాధ్యాయులకు 21వ శతాబ్దపు టీచింగ్ స్కిల్స్, లెర్నింగ్ స్కిల్స్ మరియు వివిధ బోధనా పద్దతులపై శిక్షణ ఇచ్చారు.








## నాగ్‌పూర్ అసోసియేషన్ సెక్రటరీ కు డాక్టరేట్ ప్రదానం

మహారాష్ట్ర

సెక్రటరీ, శిష్టకరణం అసోసియేషన్, నాగ్‌పూర్, మహారాష్ట్ర, శ్రీ రమేష్ పట్నాయక్ కు గౌరవ డాక్టరేట్‌తో సత్కరించారు. శనివారం - 28 అక్టోబర్, 2023న పాండిచ్చేరిలోని కంబన్ కళైరంగం ఆడిటోరియంలో యూనివర్సిటీ స్నాతకోత్సవం సందర్భంగా సామాజిక సేవా విభాగంలో గౌరవ డాక్టరేట్‌ను ఆయన సత్కరించారు.




## ఒరిస్సా అసోసియేషన్ పిక్నిక్

ఒడిశా




శిష్టకరణ అసోసియేషన్, భువనేశ్వర్, ఒడిశా 25 నవంబర్ 2023న పిక్నిక్‌ని నిర్వహించింది.

ఖుర్దా శిష్టకరణ్ అసోసియేషన్ కూడా ఈ పిక్నిక్‌లో పాల్గొంది. ఆడవారు అందరి కోసం నిర్వహించిన గేమ్‌లు గెలుపొంది, ఆధిపత్యం చెలాయించారు. Er ఆర్.ఎస్ పట్నాయక్ కు గౌరవ స్కోల్‌ను, మరియు శ్రీమతి రమా పట్నాయక్‌కు ప్రశంసా పత్రాన్ని అందించి, ప్రొఫెసర్ సుధాన్షుకు సన్మానం, శిష్టకరణ్ సంఘం చేయడం జరిగింది.



*- పంపినవారు డా. రఘుపాత్రుని భీమారావు*

## ఢిల్లీ పిక్నిక్ ఆహ్వానం

ఢిల్లీ

ఢిల్లీ శిష్టకరణాల మెగా పిక్నిక్ గెట్ టుగెదర్ 17-12-2023న ఢిల్లీ తల్కతోరా స్టేడియంలో నిర్వహించబడుతోంది. ఢిల్లీ మరియు NCR ప్రాంతంలో నివసిస్తున్న మన బంధువులందరూ తప్పకుండా మరియు ఎటువంటి సంకోచం లేకుండా పిక్నిక్‌కి హాజరు కావాలని ఆహ్వానిస్తున్నాము. పిక్నిక్‌కు హాజరయ్యే వారు ఏర్పాట్ల కోసం ముందుగా ఈ క్రింది నంబర్‌లకు హాజరయ్యే వారి సంఖ్యను తెలియజేయాలని నిర్వాహకులు ఒక అభ్యర్థన చేశారు.

శ్రీమతి డబ్బిరు మాధవి – 9310384026

శ్రీమతి గీతాంజలి పట్నాయక్ - 8368338762

శ్రీమతి దానమంత్రి పద్మజ – 9717772917

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## శిష్టకరణ కవుల కు ప్రశంసాపత్రాలు, సన్మానాలు





1) తానా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) ఆధ్వర్యంలో 9-11-2023 నుండి 100 దేశాలలో ప్రారంభమైన శాంతి సద్భావన యాత్ర కార్యక్రమంలో భాగంగా 3-11-2023 న విశాఖపట్నంలో శతకవి శ్రీ చిగురుమాళ్ల శ్రీనివాస్ గారు "వందే విశ్వమాతారం" ప్రదానం చేసిన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ ను ప్రశంసా పత్రంతో సత్కరించారు.



2) ఆఫ్రికా దేశమైన బోట్స్వానాలో ప్రారంభమయ్యే అదే యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో వందే విశ్వమాతరం ఆహ్వాన కమిటీ సభ్యులు డాక్టర్ ఆలపాటి గారు, డాక్టర్ మోటూరి నారాయణరావు నేతృత్వంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి ఈ యాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు.

3) నవంబర్ 5న వందమంది కవులు పాల్గొన్న తెలుగు వెలుగు సాహిత్య జాతి వేదిక ఆధ్వర్యంలో జరిగిన 'నా దేశం పుణ్య చరిత' కవి సమ్మేళనంలో ఈ క్రింది శిష్టకరణ సభ్యులకు స్థానం లభించింది:

1) డాక్టర్ భోగిల ఉమామహేశ్వర రావు, 2) పట్నాయకుని రామకృష్ణ, 3) డాక్టర్ డబ్బీరు శ్రీకాంత్, 4) అరసాడ సూర్యనారాయణ రావు, 5) వాసవి కరకవ, 6) బలివాడ వేణుగోపాలరావు, 7) ఉదండ్రావు రమణబాబు, 8) మోటూరి చిన్మయి శ్రీవర్షిణి. వారికి లేఖ అభినందనలు.




4) కీ.శే. నటరాజ కుప్పిలి వెంకటేశ్వరరావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా కీర్తిశేషులు గణేష్ పాత్రో ప్రసాద్ నాటిక 'కొడుకు పుట్టాల' కళాభారతి మద్దిలపాలెంలో 20 నవంబర్ నాడు వేయబడినది.



5) పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వేదికగా, హైదరాబాద్ లో తేది 16.11.2023న తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక, గోల్కొండ సాహితీ కళా సమితి, తెలుగు భాషా చైతన్య సమితి వారు సంయుక్తంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో "రైతేరాజు" కవితాంశంపై "శరత్కవి" డీవీఆర్ మూర్తి గారిని సన్మానించిన తెలంగాణ అధికార భాషా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి మంత్రి సునీత.



6) గ్రంథాలయవారోత్సవాల సందర్భంగా తేదీ 20.11.2023 సుందరయ్య భవన్, కూకట్పల్లి లో కవి సమ్మేళనం కవితా పఠనం చేసినందుకు శరత్కవి ని జ్ఞాపికతో సత్కరించిన "అక్షర కుసుమాలు" సాహితీసంస్థ కవిసమ్మేళన అధ్యక్షులు, సినీ గీతరచయిత, నంది అవార్డు గ్రహీత శ్రీ సాదనాల వేంకటస్వామి.



7)"ప్రజాకవి కాళోజీ" చలనచిత్ర టీజర్ విడుదల సందర్భంగా (తేదీ. 15.11.2023) కాళోజీ పాత్రధారి శ్రీ మూలవిరాట్ అశోక్ రెడ్డితో శరత్కవి@ ప్రసాద్ ల్యాబ్స్, బంజారాహిల్స్, హైదరాబాద్.



8) విశాఖపట్నం జిల్లా కేంద్ర గ్రంథాలయం లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కవి సత్కారం 17-11-23న అందుకున్న శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్.



9) 9 నవంబర్ 2023, అరసం విశాఖపట్నం వారి కాళీపట్నం రామారావు గారి జయంతి సందర్భంగా ఆయన కథలు సమాలోచన సభలో ప్రసంగిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్.




10) సహృదయ సాహితి ఆధ్వర్యంలో ప్రిజం కళాశాలలో తెలుగు భాషకు గొడుగు- గిడుగు అనే అంశం పై సాహిత్య కార్యక్రమం జరిగింది. సహృదయసాహితి అధ్యక్షుడు సాహితీవేత్త శేఖరమంత్రి ప్రభాకర్ అధ్యక్ష ఉపన్యాసం చేశారు. శ్రీ కుప్పిలి భీమేశ్వర రావు, శ్రీ రామతాత శిష్టకరణములు హాజరు అయ్యారు.



11) మన్యం జిల్లా పార్వతీపురం లో బాలల దినోత్సవం మరియు గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా జిల్లా కేంద్రం గ్రంథాలయంలో దీపం జ్యోతి వెలిగించే బాలలను ఉద్దేశించే ప్రసంగిస్తున్న బాల సాహితీ వేత్త బెహర ఉమామహేశ్వరరావు.

## చిత్ర కవితలు

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. 2023 డిసెంబర్ నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*










## నవరస చంటి కార్యక్రమాలు

హైదరాబాదులోని నవరస చంటిగా ప్రఖ్యాతిగాంచిన మన కళాకారుడు శ్రీ బండలుప్పి రాంప్రసాద్ రాబోయే కార్యక్రమం లు ఇక్కడ వేయడం జరిగినది. వారి మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు కనుక్కోగలరు. (9849014434)












# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | | | | | |
|---|---|---|---|---|---|
| పేరు | అనూష | పేరు | సాయి ప్రియాంక | పేరు | మౌనిక |
| ఇంటిపేరు | విప్పలవలస | ఇంటిపేరు | గేడల | ఇంటిపేరు | కరకవలస |
| తండ్రి పేరు | వి.రామకృష్ణ | తండ్రి పేరు | జి.గోపాలరావు | తండ్రి పేరు | సోమేశ్వరరావు పట్నాయక్ |
| గోత్రం | శ్రీవాస్తవ | గోత్రం | భరద్వాజ | గోత్రం | గౌతమస |
| పుట్టిన తేది | 19-Jul-1998 | పుట్టిన తేది | 25-May-1998 | పుట్టిన తేది | 18-Apr-1997 |
| నక్షత్రం | కృత్తిక | నక్షత్రం | కృత్తిక | నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5' 2" | ఎత్తు | 5' 6" | ఎత్తు | 5' 1" |
| రంగు | తెలుపు | రంగు | తెలుపు | రంగు | తెలుపు |
| వృత్తి | | వృత్తి | ప్రై. ఉద్యోగి హుండై | వృత్తి | ప్రస్తుతం కెనడాలో వర్క్ పర్మిట్ ఉంది. ఉబెర్ కెనడా |
| పనిచేసే స్థలం | | పనిచేసే స్థలం | హైదరాబాద్ | పనిచేసే స్థలం | టొరంటో కెనడా |
| విద్యార్హత | M.SC | విద్యార్హత | BE / B.TECH | విద్యార్హత | MS (PM, DIG MKTG) |
| ప్రాధాన్యత | | ప్రాధాన్యత | బిటెక్, జాబ్, తెలుగు స్టేట్స్ | ప్రాధాన్యత | యుఎస్ లేదా కెనడాలో మ్యాచ్‌ల కోసం |



| | | | | | |
|---|---|---|---|---|---|
| పేరు | భవానీ భాస్కర్ | పేరు | నాగ వెంకట సందీప్ | పేరు | హర్షవర్ధన్ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని | ఇంటిపేరు | రౌతుల | ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | ఆర్.వి.పట్నాయక్ | తండ్రి పేరు | ఆర్.వెంకటేశ్వరరావు | తండ్రి పేరు | కె.ఎన్.ఎస్.వి.ఆర్.మూర్తి |
| గోత్రం | నాగేశ్వరా | గోత్రం | కశ్యప | గోత్రం | ఉలిశేశ్వర |
| పుట్టిన తేది | 26-Mar-1990 | పుట్టిన తేది | 19-Nov-1993 | పుట్టిన తేది | 12-Mar-1995 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర | నక్షత్రం | శ్రావణ | నక్షత్రం | |
| ఎత్తు | 5' 7" | ఎత్తు | 5' 6" | ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు | రంగు | తెలుపు | రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి ఓమిక్స్ ఇంటర్నేషనల్ | వృత్తి | ప్రై. ఉద్యోగి అర్గానో | వృత్తి | ప్రై. ఉద్యోగి గల్ఫర్ |
| పనిచేసే స్థలం | వైజాగ్ | పనిచేసే స్థలం | హైదరాబాద్ | పనిచేసే స్థలం | దుబాయ్ |
| విద్యార్హత | BA | విద్యార్హత | MS | విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | డిగ్రీ, పాన్-ఇండియా, | ప్రాధాన్యత | ఉద్యోగం, పాన్-ఇండియా | ప్రాధాన్యత | |

| | | | |
|---|---|---|---|
| పేరు | గౌరీశంకర్ | పేరు | రోహిత్ పట్నాయక్ |
| ఇంటిపేరు | బెహరా | ఇంటిపేరు | పోలిమొహంతి |
| తండ్రి పేరు | బి.వి.కె.ఎస్.ప్రసాద్ | తండ్రి పేరు | పి.జి.ఎస్.పట్నాయక్ |
| గోత్రం | భరద్వాజ్ | గోత్రం | శ్రీవాస్తవ |
| పుట్టిన తేది | 25-Nov-1983 | పుట్టిన తేది | 8-Jun-1992 |
| నక్షత్రం | పుష్యమి | నక్షత్రం | ఉత్తర ఫల్గుణి |
| ఎత్తు | 5' 7" | ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు | రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి దుస్తులు పరిశ్రమ | వృత్తి | ప్రై. ఉద్యోగి టెక్ మహీంద్రా |
| పనిచేసే స్థలం | వైజాగ్ | పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | POST GRADUATE | విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | DOB- "84-89; | ప్రాధాన్యత | డిగ్రీ, జాబ్, పాన్-ఇండియా |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS


# ప్రతిభాస్థలి


## చిత్ర శిల్పకళా రంగాల్లో శ్రీ కృష్ణప్రసాద్ కృషి



చిత్ర, శిల్ప కళల్లో కృషి చేస్తున్న శ్రీ రఘుపాత్రుని కృష్ణప్రసాద్ 1976 లో పెద్దపాడు, శ్రీకాకుళం జిల్లాలో జన్మించారు. తండ్రి పార్వతీశ్వరరావు డ్రాయింగ్ టీచర్ కావడంతో ఆయనే తనకు తొలి గురువు. చిత్రలేఖనంలో టీచర్ ట్రైనింగ్ కోర్సును కాకినాడలో పి.ఆర్.జి. బాయ్స్ హైస్కూల్‌లో పూర్తి చేశారు. టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ వెంకటేశ్వర శిల్ప కళాశాల నుంచి వాస్తు, దేవాలయ నిర్మాణ కళలో నాలుగేళ్ల డిప్లొమా చేశారు. ఆయనది బొమ్మలు వేయడంతోపాటు, శిల్పాలను తయారు చేయడంలోనూ అందెవేసిన చేయి. బంకమట్టి, సిమెంట్, రాతితో చక్కటి కళాఖండాలను తీర్చి దిద్దుతారు.

కృష్ణ ప్రసాద్ చిత్రాల్లో ఎక్కువగా సాంప్రదాయ ధోరణి కనిపిస్తుంది. చిత్రకారుడిగా, శిల్పకారుడిగా కూడా కృషి చేస్తుండటం వల్ల తను ఆ కళలకు బాగా న్యాయం చేయగలనని భావిస్తారాయన. దేవాలయాలకు శిల్పాలను, వాస్తునిర్మాణాలను రూపొందిస్తూ, పర్యవేక్షిస్తుంటారు. ప్రకృతి రమణీయతను, అందాలను చక్కగా చిత్రీకరిస్తారు.


















# ఆరోగ్యమస్తు

## పోలియోపై అవగాహన - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

భారతదేశ ప్రజలకు పరిచయం లేని వైరస్ పోలియో వైరస్, 80 దశకం తర్వాత మన దేశంలో ఈ వైరస్ వలన అంగవైకల్యంతో బాధపడిన వారు లక్షల లాది సంఖ్య. రెండు చుక్కల పోలియో డ్రాప్స్ పేరుతో జరిగిన ఉద్యమము పోలియోను దాదాపుగా అణచివేసింది. దేశంలో అదే లేకపోతే దేశంలో ఎంతమంది వికలాంగులు ఉండేవారు అనేది ఊహించడం కూడా కష్టము. అపరిశుభ్రత పానీయాలు, ఆహారం పిల్లలకు ఇవ్వడమే ఈ పోలియోకు ప్రధాన కారణము. ఏదైనా వ్యాధి వస్తే రోగి మాత్రమే నయం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు, అతని కుటుంబీకులు ముందు జాగ్రత్తలు గానీ తీసుకోకపోతే ఈ పోలేయె వైరస్ ఊరు కూడా కాకుండా దేశం మొత్తం ప్రపంచం మొత్తం వ్యాపించి ఉలిక్కిపడేలా చేస్తుంది.

ఏ శాస్త్రవేత్త జానస్ సాల్క్ అనే ఆయిన దీనిని కనిపెట్టారొ ఆయన పుట్టినరోజును ప్రపంచ పోలియో దినోత్సవం గా జరుపుకుంటారు., ఈ పోలియో ఐదు సంవత్సరముల లోపు పిల్లలకు వచ్చే ఇన్ఫెక్షన్, దీనిని శిశు పక్షవాతం అని కూడా అంటారు. 1957 వ సంవత్సరం నుండి అందరికీ పోలియో వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చింది. 2000 సంవత్సరము తర్వాత టైప్ 2 వైరస్ ఒక్కటి కూడా రిపోర్టు కాలేదు. ఒకసారి సోకితే మందులు ఉండవు. పోలియో టీకాలు లేని రోజుల్లో ప్రతి 1000 మంది పిల్లలు ఐదు మంది పిల్లలు కుంటివాళ్ళుగా ఉండేవారు.

ప్రతి సంవత్సరము ఈ పోలియో వ్యాధి పై అవగాహన పెంచుటకు అక్టోబర్ నెలలో ఈ పోలియో దినోత్సవం జరుపుకున్నారు. ఈ పోలియో వ్యాధి 2023 థీమ్ ఏమనగా "తల్లులు పిల్లలకు మరియు ఆరోగ్యకరమైన భవిష్యత్తు" ఇది ఎండాకాలంలో, వర్షాకాలంలో ఆడ మగ తేడా లేకుండా వచ్చును.

ఈ పోలియో వ్యాప్తి ఎలా అనగా – అపరిశుభ్రత ఆహారము పానీయాల వలన, బహిరంగ మల విసర్జన వలన, తుమ్మినప్పుడు దగ్గినప్పుడు వచ్చే తుంపర్ల వలన, గర్భిణీ స్త్రీ నుండి బిడ్డకు ఈ పోలియో సంక్రమించును. ఈ పోలియో వైరస్ రెండు వారాలు ముక్కులో, గొంతులో, పేగుల్లో వృద్ధి చెంది రక్తంలో కలిసి వెన్నుపాములోని నాడీకణాలను దెబ్బతీసి పక్షవాతం కలిగించును. అంటు వ్యాధి కలిగించేదిగా, ఈ వ్యాధి తగ్గిన తర్వాత మూడు నెలల వరకు రోగి మలంలో ఉండి వ్యాధిని కలిగిస్తుంది.

వ్యాధి లక్షణాలు ఏమనగా – వ్యాధి తీవ్రతను బట్టి ఇది మూడు రకాలుగా ఉంటుంది. ఒకటి, అబర్టీవ్ పోలియె మైలైటిస్ – ఇందులో జ్వరము 100 డిగ్రీల వరకు ఉంటుంది. ఆకలి ఉండదు, కడుపునొప్పి, గొంతు నొప్పి, ఒళ్ళు నొప్పులు, వాంతులు, అలసట, వికారము, ముక్కు దిబ్బడ మెడ పట్టేయడం, శరీర భాగాలు నొప్పిగా ఉండడము నాడీ మండలం పై ప్రభావము చూపును. రెండవది ఏమనగా, నాన్ పెరలైటిక్ పోలియో మయోలైటిస్ – ఒకటి నుండి రెండు శాతం కేసుల్లో తలనొప్పి, మెడ వీపు నొప్పి, కాళ్లు పట్టినట్లు, జ్వరము 99 నుండి నూరు డిగ్రీల వరకు, దీనిని మైనర్ పోలియో అంటారు. ఇక మూడవది ఏమనగా, పేరలైటిక్ పోలియో మయోలైటిస్ - అత్యంత అరుదుగా ఉంటుంది కానీ తీవ్రతరమైన పోలియో రకము. దీనిని మేజర్ పోలియో మయోలైటిస్ అంటారు. ఇది క్లిష్టమైనది మరియు నేరుగా నాడీ వ్యవస్థపై దాడి చేస్తుంది. శ్వాసకోశ కండరాలు, నాడీ కండరాలు, మెదడు ఇన్ఫెక్షన్ వలన శాశ్వతంగా కండరాలు పనిచేయక మరణానికి దారితీయును, అంతేకాక ఎలాంటి లక్షణాలు లేకుండా కొందరిలో అలాంటి సందర్భ సందర్భంలో శాశ్వత వైకల్యం వచ్చును.

పోలియో నివారణ ఎలా అనగా – పోలియోరహిత దేశంగా మన భారతదేశంలో ఉంచడానికి అనేక దశాబ్దాలపరంగా కృషి జరుగుతుంది. ప్రపంచం మొత్తం కూడా ఒక్క త్రాటిపై వచ్చి ఈ పోలియో నిర్మూలన చర్యలు చేపట్టుచున్నారు, దీనికి పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార శుభ్రత, నీటి శుభ్రత, మురుగునీటి దొడ్డ శానిటేషన్ ఇంప్రూవ్ చేయాలి. అన్నింటికన్నా ముఖ్యమైనది అంటే పోలియో టీకాలు తీసుకోవాలి, దీని ద్వారా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడవచ్చు. ఈ పోలియో టీకాలు రెండు రకాలు నోట్లో చుక్కలుగా వేసే పోలియో చుక్కలను ఓపివి అంటారు. ఇంజక్షన్ రూపంలో ఇచ్చే పోలియో టీకాను ఐపివి అంటారు. మన ప్రభుత్వము ప్రతి సంవత్సరము పల్స్ పోలియో ప్రోగ్రామ్ను అమలు చేస్తుంది.



భూమ్మీద పుట్టిన ప్రతి పిల్లలకు పోలియో టీకా ను క్రమబద్ధంగా వెయ్యాలి. అది ఆరు వారాలకు మరియు 10 వారాలకు మరియు 14 వారాలకు వెయ్యాలి. శిషు వైద్య నిపుణుల సలహాలు కచ్చితంగా పాటించాలి. ఇంకా పదుల సంఖ్యలో ఉన్న ఈ పోలియో మహమ్మారిని తరిమి కొట్టాలంటే ఐదు సంవత్సరముల చిన్నారులకు క్రమం తప్పకుండా పోలియో వ్యాక్సిన్ ఇవ్వాలి. ఈ పోలియో చుక్కల మందు ఇవ్వడం వలన ఎవరు ఎటువంటి అనుమానం గానీ మూఢనమ్మకాలు గానీ పెట్టుకోకూడదు. ఆహారము పానీయాల వలన ఈ పోలియో వైరస్ శరీరంలోనికి ప్రవేశించి నాడి వ్యవస్థను దెబ్బతీయడం వలన అవయవాలు చచ్చుబడి పోతాయి. రెండు మూడు రోజుల్లో ఈ పోలియో వైరస్ తమ సంఖ్యను వృద్ధి చేసుకొని నరాలను పూర్తిగా దెబ్బతీస్తాయి. కనుక ఈ పోలియో నిర్మూలనకు ప్రజలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల, సమిష్టి కృషి ద్వారా ఈ పోలియోను పూర్తిగా నివారించవచ్చును.

పై విధంగా సమాజ సుస్థిర అభివృద్ధిలో భాగంగా ది పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా - విశాఖ జిల్లా కన్వీనర్ - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు పూర్తి అవగాహనను కలిగించినారు.



# భువన కరణం

## కీ.శే. గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ - లేఖ నివాళి

మంచి మానసంపన్నులు... విశాలహృదయులు... ఉత్సాహవంతులు...

ప్రముఖ వ్యాపార వేత్త, స్నేహశీలి, ప్రతి మనిషి క్రమశిక్షణతో మెలగాలని ప్రగాఢ ఆకాంక్ష కలిగిన వ్యక్తి, విజయవాడలో లయన్స్ క్లబ్‌లో ఉన్నతమైన పేరు ప్రతిష్టలు కలిగి, వారి సేవలు సమాజానికి అందిస్తున్న మన గుమ్మ ఉమా శంకరరావు గారు విజయనగరం జిల్లా "గుమ్మ" గ్రామంలో 22-02-1963న శ్రీ గుమ్మ చిరంజీవిరావు, శ్రీమతి శారదాంబ దంపతులకు జన్మించి, విద్యాభ్యాసం గుమ్మలక్ష్మీపురంలో ఎస్.ఎస్.సి. వరకు మాత్రమే పూర్తి చేసి అప్పటి పరిస్థితుల ప్రభావంతో బొబ్బిలిలో ఒక మందుల షాపులో గుమాస్తాగా వారి ప్రస్థానం. మంచి క్రమశిక్షణ, హార్డ్ వర్కులతో అంచెలు అంచెలుగా ఎదిగి 1984 సం ||లో ఒక ఫార్మా కంపెనీలో సేల్సు రిప్రజెంటేటివ్ గా పనిచేయుటకు విజయవాడ చేరి తనకున్న ప్రతిభా స్వభావంతో 1987 సం ||లో ఒక మందుల వ్యాపార సంస్థలో వర్కింగ్ పార్టనర్ గా అవకాశాన్ని పొంది, 1988 సం ||లో వివాహం అయిన తరువాత 1992 సం ||లో స్వయంగా సొంత వ్యాపార సంస్థ మౌనిక ఫార్మికల్స్ ప్రారంభించి, ఈనాటి వరకు విజయవంతంగా వ్యాపారాన్ని నిర్వహిస్తూ, విజయనగరం జిల్లా ప్రాంతం నుండి వచ్చి విజయవాడ లాంటి అత్యంత క్లిష్టమైన నగరంలో వ్యాపార రంగంలో రాణించి రుజువు చేసిన వీరు, మన తూర్పు ప్రాంత జిల్లాలో గల తన బంధువులకు, మిత్రులందరికి విజయవాడలో ఒక సొంతమనిషిలా, పిల్లల కాలేజీలో ఏ అవసరం అయినా సహాయపడుతూ, చదువులకు గార్డియన్ గా, వారికి సహకారాలు అందించే వ్యక్తి ఉమా శంకరరావు గారు ఉన్నారు అని అనిపించుకొన్నారు.







తన వ్యాపార సంస్థ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమందికి ఉపాధి కల్పిస్తూ, విజయవాడ లో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ మెడికాలో మెంబర్గా కొనసాగుతూ, 2007-8 సంవత్సరంలో ప్రెసిడెంట్ గా బాధ్యతలు తీసుకుని విజయవాడ నగర ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఎన్నో కంటి ఆపరేషన్లు చేయించి, మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించి తనదైన శైలిలో జిల్లాలోనే ఒక మంచి నాయకునిగా ఎదిగిన మన ఉమా శంకర రావు గారికి ఒక అమ్మాయి ఒక అబ్బాయి.



వీరి అన్నయ్య గారు శ్రీ గుమ్మ జగదీశ్వరరావు రాజాం వాస్తవ్యులు. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిగా మంచి పేరు ప్రఖ్యాతలు కలిగి ఉన్నారు. తమ్ముడు శ్రీ గుమ్మ గాంధీ కృష్ణ గారు విశాఖపట్నం వాస్తవ్యులు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ గా విశాఖ జొన్నల ఆఫీసులో ఉంటూ విశాఖపట్నంలో మన శిష్టకరణ సంఘంలలో ప్రముఖ పాత్ర వహించుచున్నారు.

ఉమా శంకరరావు గారు కృష్ణాజిల్లా శిష్టకరణం సంఘం అధ్యక్షుల హోదాలో పెద్ద పిక్నిక్ ని ఘనంగా నిర్వహించి, ఏ.వి.జె గారు, పోలుమహంతి గారు, కృష్ణారావు గారిని సాదరంగా ఆహ్వానించి, రాష్ట్రసంఘం రౌండు టేబుల్ మీటింగుకూడా శివకుమార్ పట్నాయక్ గారితో కలిసి నిర్వహించారు. ఆలిండియా శిష్టకరణసంఘం కోశాధికారిగా అత్యంత బాధ్యతాయుతమైన పదవిని చేపట్టారు. శిష్టకరణాలసంఘం తరపున ఎన్నో సేవాకార్యక్రమాలు చేసి పేరుపొందారు.

వీరి అకాలమరణం యావత్ సమాజానికి ప్రత్యేకంగా శిష్టకరణజాతికి తీరని నష్టం. వీరు లేని లోటు భర్తీచేయడం కష్టం. వీరి పవిత్రాత్మకు శాంతిచేకూరాలని సద్గతులు ప్రసాదించాలని కోరుకుంటున్నాము. వీరి కుటుంబసభ్యులకు మా ప్రగాఢసంతాపం తెలియజేసుకుంటున్నాము

*--సదాశివుని లక్ష్మణరావు తో జె. వి. చంద్రబాబు.*

## శిష్టకరణ సాహిత్య 'ప్రభా' కిరణం

కవులెవరైనా శతకాలు రాస్తారు. కవులెక్కువమంది శతకాలు రాశారు. అతి తక్కువమందే సహస్రాలు రాస్తారు. అందులో ఒకరు మన శిష్టకరణం కవులు విశాఖపట్నానికి చెందిన శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు. ప్రభాకిరణాలు అంటూ మొదలుపెట్టి ప్రతీరోజూ రోజుకొక కిరణం చొప్పున ఆ సూర్యకిరణాలు మనల్ని చేరకముందే రాసి మన సాహితీ గ్రూపుల్లో పెట్టేవారు. ఐదు వందల కిరణాలతో ముగిద్దామనుకుని ఆ సూర్యదేవుని సహస్ర ప్రభాత కిరణాల స్ఫూర్తితో సహస్ర కిరణాలు రాసి మన ముంగిట ఉంచారు. ఐదు వందల కిరణాలతో మొదటి సంపుటి పుస్తకంగా వెలువరించారు. సహస్రకిరణాలు సహస్రందాటి మరో శతకం కూడా అయిపోయి, ఈ రోజుకి 1138 వ కిరణం రాసి పోస్టుచేశారు. వీరికి హృదయపూర్వక అభినందనలు. వీరి సంస్థ సహృదయసాహితి వ్యవస్థాపక అధ్యక్షులుగా చక్కగా నిర్వహిస్తూ, సాహితీసేవ చేస్తున్నారు. వీరి నుంచి స్ఫూర్తిపొంది మన శిష్టకరణాలలో చాలామంది కవులుగా మారారు. ఇప్పటికీ వీరి నుండి సూచనలు తీసుకుంటుంటారు. వీరి ఇంటివద్ద స్వంత గ్రంథాలయం ఉండడం వీరి సాహితీ పిపాస, అభిలాషకు తార్కాణం. వీరింటివద్ద మనవారు వెళ్ళినపుడంతా సాహితీ చర్చలే జరుగుతుంటాయి. వీరి కిరణాలు నిరంతరం సాగుతూ ద్విసహస్రం దిశగాసాగాలని కోరుకుంటున్నాను. వీరు చేస్తున్న ఈ ప్రక్రియ నిజంగా గిన్నెస్ బుక్ ఆఫ్ వరల్డు రికార్డ్స్ లో నిక్షిప్తం కావలసిన అవసరం ఉంది. ఆ దిశగా వారి వెబ్ సైటుకి వెళ్ళి దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరుచున్నాను. మన శిష్టకరణాలలో కథా రచయితగా కీ.శే. బలివాడ కాంతారావుగారు ఎంతపేరు సంపాదించారో, కవిగా మన శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు అంతపేరు సంపాదిస్తారన్నది వాస్తవం. అభినందనలు. శుభాకాంక్షలు.



*సదాశివుని లక్ష్మణరావు*
*విశాఖపట్నం*

# మన సంపదలు

## సూఫీ మార్గము



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ఆధ్యాత్మిక సంస్కృతులు అదే బోధిస్తున్నాయని తెలుసుకోవడం ఆసక్తికరంగా ఉంది. పాఠకులు సూఫీ మార్గము గురించి చదువుకోవచ్చు, మరియు ఇది హిందూ ఆధ్యాత్మికతకు ఎంత దగ్గరగా ఉందో తెలుసుకోండి. సూఫీ మార్గాన్ని తస్సావుఫ్ అని కూడా అంటారు. సూఫీయిజం గురు పరంపర అనుసరిస్తుంది, మరియు పవిత్రమైన జ్ఞానం పరంపర ద్వారా పంపబడుతుంది. నేర్చుకున్న మాస్టర్‌ను సూఫీ సంస్కృతిలో షేక్ అని పిలుస్తారు. దివ్యమైన శక్తి, షేక్ ద్వారా విద్యార్థులకు ప్రసారం చేయబడుతుంది. సూఫీలు ప్రధానంగా భగవంతునితో కలిసిపోవడమే లక్ష్యంగా పెట్టుకుంటారు. వారి ఏకైక ఉద్దేశ్యం అల్-హక్ (సత్యం) ను అనుభవించడము. ఇది స్వీయ-శుద్ధి (తజ్కియా) ద్వారా సాధించబడుతుంది. ఉన్నత ధర్మాలను పొందడము మరియు అహాన్ని తొలగించండము వారి లక్ష్యం. ఈ ప్రక్రియను తెర తీయడము (కష్ఫ్) అంటారు. అహం యొక్క పూర్తి తొలగింపు, మరియు ప్రాపంచిక విషయాలపై ఆసక్తి లేని స్థితికి తగ్గించడంను వారు వినాశనం అంటారు, ఇది సూఫీ అనుచరుడి ముఖ్య ఉద్దేశ్యం.

ధ్యానం ప్రధాన అభ్యాసం అయితే, దిఖర్, సమ, జియారా, విర్ద్ వంటి ఇతర అభ్యాసాలు ఉన్నాయి. దిఖర్ అనగా భగవంతుని మరియు అతని మహిమను స్మరించండము, ఇది అనుచరులను ఉత్కృష్ట స్థితికి తీసుకువెళుతుంది. సమా అనగా దేవుని పాటలు మరియు సంగీతాన్ని వినడము. జియారా సాధువుల సమాధులను సందర్శించుట. విర్ద్ అనేది గుంపుగా ప్రార్థన చేయుట. సూఫీలు భగవంతుని ఆలోచనతో మునిగి ఉంటారు. అది వారిని పరిత్యాగం మరియు వినాశనం యొక్క దశకు పెంచుతుంది.

"మీరు ఎటువైపు తిరిగినా అక్కడ దేవుని ముఖం ఉంటుంది" - ఖురాన్ 2:115. సూఫీలు ఈ వాస్తవాన్ని నొక్కి వక్కాణించారు మరియు సర్వవ్యాప్తిత్వాన్ని చూడాలని లక్ష్యంగా పెట్టుకుంటారు. ఇది 'వహ్దత్ అల్-వుజూద్' మరియు 'వాదుత్ అల్-ముల్హాకా' వంటి కొన్ని సూఫీ సంస్కృతుల నినాదాలలో కూడా ప్రసిద్ధి చెందింది మరియు గౌరవించబడుతుంది. ఇది స్థూలంగా దేవుని ఐక్యత మరియు ఏకత్వానికి అనువదిస్తుంది. ఇది అద్వైతం బోధించే సత్యముకి చాలా దగ్గరగా ఉంటుంది లేదా అదే విధంగా ఉంటుంది. ప్రేమ - సొంత జీవిని ప్రేమించడం, దేవుణ్ణి ప్రేమించడం మరియు ఇతరులను ప్రేమించడం సూఫీ సాధువులు ఖచ్చితంగా నొక్కిచెప్పారు. సూఫీ మార్గములో అనేక సంప్రదాయాలు ఉన్నాయి. ఇవి తరికా అని పిలువబడే సూఫీ సంప్రదాయములు. వీటిలో కొన్ని కాదరియా, మావేలేవియ్యా, షాదెల్లియా, మరియు చిస్తియా. ప్రఖ్యాతమైన కవి రూమి మావెలేవియ్య క్రమానికి చెందినవాడు.

కింది గ్రంథాల నుండి సూఫీయిజం గురించి మరింత తెలుసుకోవచ్చు: కితాబ్-అల్లుమా-ఫిల్'తస్సావుఫ్ మరియు కష్ఫ్ అల్-మజూబ్. సూఫీలుగా తమ అంతర్గత ప్రయాణాన్ని కొనసాగిస్తూ మరియు తమని తాము శుద్ధి చేసుకుంటూ, వారి లక్ష్యం ఫిత్ర్ (అంతిమ అనుభవం) అనుభవించడం. ఆ అనుభవము తర్వాత వారిని వాలి (ఒక మాస్టర్) అని పిలుస్తారు.

# భూగ్రహాన్ని కాపాడుదాం

## వాడిన బాటిల్ క్యాప్స్ హెయిర్ క్లిప్స్ గా రూపాంతరం







శ్రీమతి నళిని మంగపతి రావు సృజనాత్మక సృష్టి

# ఐక్యవేదిక కాలమ్


### లేఖ సంపాదకీయ బృందం

| | | |
|---|---|---|
| ముఖ్య సంపాదకులు | : | జన్నుమహంతి చంద్రబాబు (80748 00939) |
| ముఖ్య ప్రచురణకర్త | : | ఆదివిష్ణు వందన (80560 18566) |
| ఉప సంపాదకులు | : | రవి కరకవలస (96522 33372) |
| ఉప ప్రచురణకర్త | : | దశమంతరావు శిల్ప |
| సహ సంపాదకులు | : | మంత్రి నరసింహారావు (87127 15448) |
| | | ఆవిలాల శ్రీధర్ (7075735811) |
| | | ఆర్తి పట్నాయక్ (83191 11213) |
| గౌరవ సంపాదకులు | : | సదాశివుని లక్ష్మణరావు (92477 83307) |
| వ్యవస్థాపక ప్రచురణకర్త | : | శేఖరమంత్రి నరహరినాథ్ (98814 03533) |


### అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

కో-ఆర్డినేటర్:
భరత్ వికాస్ ((71717 82976

https://skiv.online/VivahaVedika

కో-ఆర్డినేటర్:
నరేష్ డి (96405 67625)

https://www.facebook.com/sistakaranam.community

కో-ఆర్డినేటర్:
యజ్ఞ వివేక్ (63018 56878)